www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
శనివారం 15, మార్చి 2025 | సంపుటి : 15 | సంచిక : 146 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్
akshithanews | akshithatelugudaily

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం




## విచారణకు పోచంపల్లి



వార్త 2లో

## గ్రూప్ 3 ఫలితాలు




వార్త 2లో

## టిటిడి తీరు మారలే



వార్త 2లో

# ప్రధాని మోదీకి థ్యాంక్స్

మాస్కో: అక్షిత ప్రతినిధి :

ఉక్రెయిన్, రష్యా మధ్య శాంతి నెలకొల్పేందుకు ప్రపంచ దేశాల నేతలు చేస్తున్న ప్రయత్నాలపై వ్లాదిమిర్ పుతిన్ స్పందించారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని మోదీలకు ఆయన థ్యాంక్స్ తెలిపారు. ఉక్రెయిన్, రష్యా యుద్ధాన్ని ఆపేందుకు ట్రంప్, మోదీలు నోబెల్ మిషన్ చేపట్టినట్లు తెలిపారు. ఉక్రెయిన్‌తో 30 రోజుల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరే అవకాశం ఉన్న నేపథ్యంలో పుతిన్ ఈ వ్యాఖ్యలు చేశారు. కాల్పుల విరమణపై చర్చలు చేపట్టేందుకు రష్యా సిద్ధంగా ఉందని, కానీ ఆ ఒప్పందానికి ముందు షరతులపై క్లారిటీ రావాలన్నారు. 2024 జూలైలో చేసిన ప్రతిపాదన ప్రకారం స్వల్పకాల పరిష్కారాలకు తాము అంగీకరించబోమని పుతిన్ పేర్కొన్నారు. కానీ యుద్ధ సంక్షోభాన్ని శాశ్వతంగా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఉక్రెయిన్, రష్యా సమస్య పరిష్కారానికి అమెరికా ప్రతినిధులు కొన్ని రోజుల క్రితం సౌదీ అరేబియాలో భేటీ నిర్వహించిన విషయం తెలిసిందే. ఉక్రెయిన్ ప్రతినిధులతో నిర్వహించిన చర్చల్లో 30 రోజుల కాల్పుల విరమణ ప్రతిపాదన వచ్చింది.



## సప్తవర్ణ శోభితం..
# సకల జనుల సంబురం

### సీఎం రేవంత్ హోళీ గ్రీటింగ్స్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

దేశ వ్యాప్తంగా హెూలీ సంబరాలు ఘనంగా జరుగుతున్నాయి. యువత ఒకరిపై ఒకరు రంగులు పూసుకుంటూ రంగుల పండుగ హెూలీని ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ పండుగ జోరుగా జరుగుతోంది. ఈ క్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. "సప్తవర్ణ శోభితం.. సకల జనుల సంబురం.. ప్రజలందరికీ హెూలీ శుభాకాంక్షలు" అంటూ సీఎం ట్వీట్ చేశారు. అలాగే ఈ రంగుల పండుగను అందరూ వైభవోపేతంగా జరుపుకోవాలని అన్నారు. ఈ పండుగ అందరీ కుటుంబాల్లో ఆనందాలు నింపాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు





## చట్టసభలంటే విలువ లేని బిఆర్ఎస్

- స్పీకర్‌నే నిందించి... నిరసనలు చేయడమా
- బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి పొన్నం

చట్టసభల్లో ప్రజాస్వామ్యానికి సభకు నాయకుడు ముఖ్యమంత్రి అయితే, సభ మొత్తానికి అధిపతి స్పీకర్ అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అటువంటి స్పీకర్ ని పట్టుకొని సభ మీ ఒక్కడిది కాదు అని మాట్లాడడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమే గాకుండా మొత్తం సభనే అవమానించడం అని మంత్రి అన్నారు.

వివరాలు 2లో..

## హస్తిన చుట్టూ చక్కర్లు కొట్టినా రూపాయి తేలే

### రేవంత్ ఢిల్లీ పర్యటనలపై కేటీఆర్ విమర్శలు



# 24,25 తేదీల్లో బ్యాంకులు బంద్

హైదరాబాద్: అక్షిత ప్రతినిధి :

వారంలో ఐదు రోజుల పని దినాలతో పాటు పలు డిమాండ్లపై ఇండియన్ బ్యాంకు అసోసియేషన్స్ (ఐబీఏ)తో జరిగిన చర్చలు సఫలం కాకపోవడంతో యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) ఈ నెల 24, 25 తేదీల్లో రెండు రోజుల పాటు దేశవ్యాప్త సమ్మెను ప్రకటించింది. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఉద్యోగులు, ఆఫీసర్ డైరెక్టర్ పోస్టులను భర్తీ చేయాలన్న అంశాలు యూఎఫ్‌బీయూ డిమాండ్లలో ఉన్నాయి. ఆర్థిక సేవల విభాగం ఇటీవలి సూచనలను ఉపసంహరించుకోవాలని, ఇవి ఉద్యోగ భద్రతకు ముప్పు కలిగిస్తున్నాయని యూఎఫ్‌బీయూ ఆందోళన వ్యక్తం చేస్తోంది. గ్రాట్యుటీ చట్టాన్ని సవరించాలని, పరిమితిని రూ. 25 లక్షలకు పెంచాలని, ఆదాయపు పన్ను నుంచి మినహాయింపును ఇవ్వాలని తొమ్మిది బ్యాంకు ఉద్యోగ సంఘాలతో కూడిన యూఎఫ్‌బీయూ డిమాండ్ చేస్తోంది.




## కిమ్ జోంగ్ ఉన్‌తో ఇప్పటికీ నాకు మంచి సంబంధాలు ఉన్నాయి



వార్త 2లో

## దళిత స్పీకర్‌ను అవమానించడం సబబేనా

### ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ



వార్త 2లో

## సమస్యలను ఎత్తిచూపితే సస్పెండ్ చేస్తారా..

### మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

బడంగ్ పేట్, అక్షిత ప్రతినిధి :

ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపినందుకు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ చేయడం దారుణమని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బడ్జెట్ సెషన్ పూర్తయ్యే దాకా సస్పెండ్ చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దుష్టపాలన కొనసాగిస్తున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో సమస్యలను ప్రస్తావించకుండా చేయడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆమె ఆరోపించారు.



# విచారణకు పోచంపల్లి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఫామ్‌హౌస్ కేసులో పోలీసుల విచారణకు హాజరయ్యారు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి . ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ఎమ్మెల్సీకి మొయినాబాద్ పోలీసులు రెండు సార్లు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఫామ్‌హౌస్‌లో జరిగిన కోడి పందాలపై మొదటి సారి ఇచ్చిన నోలీసులపై పోచంపల్లి సమాధానం ఇచ్చారు. అయితే రెండో సారి మాత్రం వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలంటూ పోలీసులు పేర్కొన్నారు. దీంతో శుక్రవారం ఉదయం వ్యక్తిగతంగా మొయినాబాద్ పోలీసుల ఎదుట విచారణకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. కాగా.. సంక్రాంతి పండుగ తర్వాత మొయినాబాద్ ఫామ్‌హౌజ్‌లో కోడి పందాలు, క్యాసినో నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ పోలీసులు ఫామ్‌హౌజ్‌పై దాడి చేశారు. కోడిపందాలు, క్యాసినో ఆడుతున్న దాదాపు 64 మంది అదుపులోకి తీసుకున్నారు. అలాగే దాదాపు రూ.30 లక్షల నగదు, 55 లగ్జరీ కార్లు, పందాల కోసం ఉపయోగించే 86 కోళ్లు, కోడి కత్తులను స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో 10 మంది తెలంగాణకు చెందిన వారు కాగా.. మిగిలిన వారు అంతా ఏపీ వాసులే. కోడిపందాలు నిర్వహిస్తున్న భూపతిరాజు శివకుమార్ వర్మ అలియాస్ గబ్బర్ సింగ్ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇంతకు ముందు రెండు మూడు సార్లు కూడా మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో కోడిపందాలు నిర్వహించినట్లు పోలీసులు గుర్తించారు. కేసును నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేబట్టారు. అయితే దర్యాప్తులో భాగంగా ఫామ్‌హౌస్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిదిగా పోలీసులు గుర్తించారు. దీంతో ఆయనకు పోలీసులు మొదటి సారి నోటీసులు ఇవ్వగా.. ఫిబ్రవరి 17 నోటీసులపై వివరణ ఇచ్చారు ఎమ్మెల్సీ. న్యాయవాదితితో కలిసి వచ్చిన పోచంపల్లి ఫామ్‌హౌస్‌కు సంబంధించి లిఖితపూర్వకంగా వివరణ ఇచ్చారు. అయితే మొయినాబాద్ ఫామ్‌హౌస్ తననే అని 2023లో రమేష్ కుమార్ రెడ్డి అనే వ్యక్తికి లీజుకు ఇచ్చినట్లు పేర్కొన్నారు. రమేష్‌తో పాటు మరొకరికి కూడా లీజ్‌కు ఇచ్చినట్లు చెప్పారు. లీజ్‌కు ఇచ్చిన భూమిని ఏపీకి చెందిన వ్యాపారి భూపతి రాజు శివ కుమార్ వర్మ అలియాస్ గబ్బర్ సింగ్ తీసుకున్నట్లు తెలిపారు. అయితే కోడిపందాలకు తనకు ఎలాంటి సంబంధం లేదని పోలీసులకు ఇచ్చిన లేఖలో వెల్లడించారు పోచంపల్లి శ్రీనివాస్. ఇదిలా ఉండగా.. రెండో సారి కూడా పోచంపల్లికి నోటీసులు ఇచ్చారు పోలీసులు. వ్యక్తిగతంగా హాజరుకావాలంటూ నోటీసుల్లో పేర్కొనడంతో ఈరోజు పోలీసుల ఎదుట బీఆర్ఎస్ ఎమ్మెల్సీ విచారణకు హాజరయ్యారు.

# గ్రూప్ 3 ఫలితాలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ గ్రూప్3 సర్వీసు పోస్టుల ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్ర వెంకటేశం ఈ రోజు ఫలితాలను విడుదల చేశారు. ఈ పరీక్షలు రాసిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో తమ వివరాలు నమోదుచేసి ఫలితాలను చెక్ చేసుకోవచ్చు. మొత్తం 1365 గ్రూప్ 3 పోస్టుల భర్తీకి రాష్ట్రవ్యాప్తంగా 1401 పరీక్ష కేంద్రాల్లో గతేడాది నవంబర్ 17, 18 తేదీల్లో రాత పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా 5,36,400 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. వారిలో 2,69,483 మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. అంటే సగం మంది (50.24శాతం మంది) మాత్రమే గ్రూప్ 3 పరీక్షలకు హాజరయ్యారన్నమాట. మొత్తం 3 పేపర్లకు ఈ పరీక్షలు జరిగాయి. కాగా ఇప్పటికే షెడ్యూలు ప్రకారం మార్చి 10, 11 తేదీల్లో గ్రూప్-1, గ్రూప్-2 రాతపరీక్షల మార్కులను వెల్లడించిన కమిషన్.. మార్చి 14న గ్రూప్ 3 జనరల్ ర్యాంకు జాబితాను కూడా వెల్లడించింది. ఆయా పోస్టులకు సంబంధించిన మార్కులతో కూడిన జనరల్ ర్యాంకింగ్ జాబితాలో అభ్యర్థులు తమ మార్కులను చెక్ చేసుకోవచ్చు. 563 గ్రూప్ 1 సర్వీసు పోస్టులకు, 783 గ్రూప్ 2 సర్వీసు పోస్టులకు నియామక ప్రక్రియను అధికారులు వేగవంతం చేస్తున్నారు. ఇవి రెండూ పూర్తైన తర్వాత గ్రూప్ 3 పోస్టులకు తుది జాబితా వెల్లడిస్తారు.

# టిటిడి తీరు మారలే

## సిఫారసు లేఖలను అంగీకరించకపోవడం దుర్మార్గం
## టిటిడితో ఇక తాడోపేడో తేల్చుకుంటాం
## బిజెపి ఎంపి రఘునందన్ రావు హెచ్చరిక

**తిరుమల, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అనుమతించకపోతే, రాష్ట్రంలోని అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు కలిసి తిరుమలలో టీటీడీ అధికారులతో తేల్చుకుంటామని మెదక్ ఎంపీ, బీజేపీ నేత రఘునందన్ రావు హెచ్చరించారు. ఇది తెలంగాణ ప్రాజప్రతినిధులను అవమానించడమేనని అన్నారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖల ద్వారా భక్తులకు దర్శన అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం తిరుమల శ్రీవారిని వీఐపీ బ్రేక్ దర్శనం ద్వారా దర్శించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడిన రఘునందన్ రావు, వేసవి సెలవుల్లో అధిక సంఖ్యలో భక్తులు తిరుమలకు వచ్చేందున, తమ సిఫార్సు లేఖల ద్వారా వీరికి దర్శన అవకాశాన్ని కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. టీటీడీ బోర్డు ఇప్పటికే ఫిబ్రవరి 1వ తేదీ నుంచి తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను ఆమోదిస్తామని ప్రకటించిందని గుర్తు చేశారు. అంతేకాకుండా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 294 మంది ఎమ్మెల్యేల సిఫార్సు లేఖలను అంగీకరించిన టీటీడీ, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎమ్మెల్యేలకే ఈ సదుపాయాన్ని పరిమితం చేయడం అన్యాయం అని అన్నారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలను సమానత్వంతో అంగీకరించాలని, ఎలాంటి వివక్ష చూపకూడదని కోరారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా జోక్యం చేసుకుని, తెలంగాణ ప్రజాప్రతినిధులకు కూడా ఆంధ్రప్రదేశ్ ప్రజాప్రతినిధులతో సమానంగా ప్రాధాన్యత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# చట్టసభలంటే విలువ లేని బిఆర్ఎస్

## స్పీకర్‌నే నిందించి...నిరసనలు చేయడమా
## బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి పొన్నం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

చట్టసభల్లో ప్రజాస్వామ్యానికి సభకు నాయకుడు ముఖ్యమంత్రి అయితే, సభ మొత్తానికి అధిపతి స్పీకర్ అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అటువంటి స్పీకర్ ని పట్టుకొని సభ మీ ఒక్కడిది కాదు అని మాట్లాడడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమే గాకుండా మొత్తం సభనే అవమానించడం అని మంత్రి అన్నారు. స్పీకర్ మళ్ళీ అవకాశం ఇచ్చి పొరపాటు అంటుంటే కూడా సరిదిద్దుకోకుండా ..సభ మీది కాదు అని మాట్లాడిన జగదీశ్ రెడ్డి ముమ్మాటికి శిక్షార్హుడని అన్నారు. ఇంతచేసి తమకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారు అని ఆయన మండిపడ్డారు. ఇవన్నీ గమనిస్తున్న బీఆర్ఎస్ నాయకత్వం కూడా జగదీశ్వర్ రెడ్డి చేసింది తప్పు.. స్పీకర్ ని సభలో ఇలా మాట్లాడడం మంచిది కాదని చెప్పడం లేదంటే వారికి సభ పట్ల ఎంత గౌరవం ఉందో తెలుస్తుందని అన్నారు. అడ్డంగా సభావేదికగా స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసి, ధర్నాలు చేయడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ప్రవర్తించిన వాళ్ళే ఈరోజు నిరసనలు తెలుపుతున్నారు అంటూ పొన్నం ప్రభాకర్ విమర్శించారు. రాష్ట్రంలో నిరసనలకు బీఆర్ఎస్ పిలుపునివ్వం హాస్యాస్పదం అని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడడానికి కనీసం జ్ఞానం అయినా బీఆర్ఎస్ పార్టీకి రావాలి అని పేర్కొన్నారు. సభలో ఏ విధంగా ఉండాలి సభ వేదికపై ఏ విధంగా ప్రవర్తించాలో తెలిసి కూడా ఇలా చేస్తున్నారంటే ఇది ఉద్దేశ్యపూర్వకంగా చేస్తున్నారని అనేది అర్థం అవుతుందన్నారు. ఇది ప్రజలు గమనించాలి.. సభకు కొన్ని సంప్రదాయాలు పద్ధతులు ఉంటాయన్నారు. దళితుడు కాబట్టి ఆ విధంగా వ్యవహరించారని మాట్లాడుతున్నారు.. ఇదే బీఆర్ఎస్ గతంలో శాసన మండలి చైర్మన్ మీద కాగితాలు పడేసారని ఇద్దరు సభ్యులను తొలగించి బర్తరఫ్ చేశారు.. ప్రజాస్వామ్యంలో ఇది మర్చిపోయారా?..

# హస్తిన చుట్టూ చక్కర్లు కొట్టినా రూపాయి తేలే

## రేవంత్ ఢిల్లీ పర్యటనలపై కేటీఆర్ విమర్శలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే ఢిల్లీ పర్యటనలు చేసినా రాష్ట్రానికి ఎటువంటి నిధులు తీసుకురాలేకపోతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం పదవి చేపట్టినప్పటి నుంచి రేవంత్ రెడ్డి మొత్తం 39 సార్లు ఢిల్లీకి వెళ్లినప్పటికీ, రాష్ట్రాభివృద్ధికి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేకపోయారని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ తీరు 'గల్లీలో హోదా మరిచి తిట్లు, ఢిల్లీలో చిట్‌చాట్లు' అన్నట్లు ఉందని, తన కార్యాలయం దాటి బయటకి రావడానికైనా తడబడే రేవంత్ ఢిల్లీలో మాత్రం మాటలతో కోటలు కట్టే ప్రయత్నం చేస్తున్నారని సెటైర్ వేశారు. ఈ మేరకు ఇవాళ కేటీఆర్ తన ట్విట్టర్ ఖాతాలో పలు ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో సాగునీటి సమస్య తారాస్థాయికి చేరుకున్నా, పంటలు ఎండిపోతున్నా, రైతులు బిక్కుబిక్కుమంటూ విలవిలలాడుతున్నా సీఎం కనీసం సమీక్ష సమావేశం కూడా నిర్వహించకుండా ఢిల్లీకి వరుసగా పర్యటనలు నిర్వహించడం సరికాదని ఆయన మండిపడ్డారు. రాహుల్ గాంధీతో రేవంత్ రెడ్డి వ్యక్తిగత సంబంధాల గురించి తెలంగాణ ప్రజలకు ఎలాంటి అవసరం లేదని, మీ సంబంధం మీకే, దాని వల్ల తెలంగాణ ప్రజలకు ఏ మేలు జరుగుతుందో చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు గత ఎన్నికల్లో మీ పార్టీకి ఓటు వేసి మోసపోయామని ఇప్పుడు గ్రామా గ్రామాన, గల్లీ గల్లీల్లో తీవ్ర అసంతృప్తితో బయటపడుతున్నారు. అయితే, ప్రజల వాస్తవ సమస్యలపై స్పందించాల్సిన సీఎం మాత్రం తమ బాధలను పట్టించుకోకుండా ఢిల్లీ చుట్టూ తిరుగుతూ రాజకీయ లబ్ధిపొందే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. 'ముఖం బాగోలేక అద్దం పగలగొట్టినట్లు, పాలన చేయలేక పాతగజెలు మోగించినట్లు హామీలు అమలు చేయక, గాలిమాటలతో రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు,' అంటూ కేటీఆర్ ఘాటుగా విమర్శించారు. చివరగా, 'జాగో తెలంగాణ జాగో' అంటూ ప్రజలను అప్రమత్తం చేయాలని తన ట్వీట్‌లో పిలుపునిచ్చారు.

# కిమ్ జోంగ్ ఉన్ తో ఇప్పటికీ నాకు మంచి సంబంధాలు ఉన్నాయి:

## అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

**హైదరాబాద్: అక్షిత ప్రతినిధి :**

ఉత్తరకొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కిమ్ తో తనకు ఇప్పటికీ మంచి సంబంధాలు ఉన్నాయని ఆయన చెప్పారు. కానీ, కిమ్ ఒక అణుశక్తి అని వ్యాఖ్యానించారు. ఏం జరుగుతుందో చూద్దామని అన్నారు. నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టేతో ఓవల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మీడియా అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు. మన దగ్గర చాలా ఆయుధాలు ఉన్నాయని%ొ% వాటి శక్తి చాలా ఎక్కువని ట్రంప్ చెప్పారు. మనం అణ్వాయుధాల సంఖ్యను తగ్గించగలిగితే అది గొప్ప విజయం అవుతుందని అన్నారు. అణ్వాయుధాలను తగ్గించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఉత్తరకొరియా, ఇండియా, పాకిస్థాన్ వద్ద కూడా అణ్వాయుధాలు ఉన్నాయని అన్నారు. ట్రంప్ వ్యాఖ్యలు ఉత్తరకొరియా అణ్వాయుధాల విధానంలో ఎలాంటి మార్పునైనా సూచిస్తున్నాయా? అనే ప్రశ్నకు వైట్ హౌస్ అధికారి మాట్లాడుతూ%ొ% ట్రంప్ తన తొలి పదవీకాలంలో చేసినట్టుగానే ఉత్తరకొరియాను అణ్వాయుధ రహితంగా చేస్తారని చెప్పారు. ట్రంప్ తన తొలి పదవీకాలంలో కిమ్ తో చర్చలు జరిపిన సంగతి తెలిసిందే.

# దళిత స్పీకర్‌ను అవమానించడం సబబేనా

## జగదీశ్ రెడ్డి క్షమాపణలు చెప్పాల్సిందే
## ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

**కామారెడ్డి, అక్షిత ప్రతినిధి :**

బిఆర్ఎస్ పార్టీ అల్లరి చేయడం ద్వారా సమస్యలను డైవర్ట్ చేయాలని చూస్తోందని, తమ తప్పుల కప్పిపుచ్చుకునేందుకు యత్నిస్తోందని ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. అసెంబ్లీలో స్పీకర్‌ను అవమానించిన జగదీశ్ రెడ్డి నీతి వాక్యాలు పలుకుతున్నారని మండిపడ్డారు. చేసిన తప్పులను ఒప్పుకోకుండా బిఆర్ఎస్ కూడి సిగ్గు లేకుండా వ్యవహరిస్తోందని అన్నారు. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని బడ్జెట్ సమావేశాలు ముగిసేవరకూ సస్పెండ్ చేయడం సరైనదేనని అన్నారు. జగదీశ్ రెడ్డి సస్పెన్షన్‌ను ఎత్తివేయాలంటూ.. బిఆర్ఎస్ నేతలు నిరసనలు చేయడం మరింత దుర్మార్గమని అన్నారు. గతంలో బిఆర్ఎస్, కెసిఆర్ ప్రభుత్వం దళితులకు విలువ ఇవ్వలేదని ఆయన అన్నారు. ఇప్పుడు తమ స్పీకర్‌ను బిఆర్ఎస్ అవమానించిందని మండిపడ్డారు. కెటిఆర్‌కు దళితులపై ఉన్న ప్రేమేంటో ప్రజలంతా గమనిస్తున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్లు ప్రభుత్వంలో ఉన్న మీరు స్పీకర్‌కు ఇస్తున్న విలువ ఏంటో తెలుసుకోవాలని పేర్కొన్నారు. దళిత స్పీకర్‌ను అవమానించి, అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా చేస్తాననడం సిగ్గు చేటని అన్నారు. కెటిఆర్‌కు దళితులపై ఎలాంటి చిత్తశుద్ధి లేదని.. రెచ్చగొట్టేలా మాట్లాడి అసెంబ్లీని స్తంభింప చేస్తున్నారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరి యాగీని ప్రజలు చూస్తున్నారని, వీరికి తగిన బుద్ధి చెప్పడం ఖాయమని షబ్బీర్ అన్నారు.

# సెకీ ఒప్పందాన్ని కొనసాగించడం దుర్మార్గం

## అవినీతికి పాతరేయకుండా పెద్దపీట వేస్తా
## సిఎం చంద్రబాబు తీరుపై సిపిఎం మండిపాటు

**విజయవాడ, అక్షిత ప్రతినిధి :**

లక్షా పదివేల కోట్ల రూపాయల విద్యుత్ భారం మోపే అవినీతికర సెకీ ఒప్పందాన్ని రద్దు చేయాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ మరోసారి డిమాండ్ చేసింది. ఒప్పందాన్ని రద్దు చేయబోమని, కొనసాగిస్తామని ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా ప్రకటించడాన్ని సిపిఐ(యం) తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ మేరకు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పత్రికా ప్రకటనను విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వ ఒత్తిడి మేరకు గతంలో వైసిపి ప్రభుత్వం సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకీ) ద్వారా అదానీ సంస్థల నుండి 7 వేల మెగావాట్ల విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని చేసుకున్నది. ఆనాటి ప్రభుత్వ పెద్దలకు 1750 కోట్ల రూపాయల ముడుపులిచ్చి ఈ ఒప్పందం చేసుకున్నట్లు అమెరికా కోర్టులలో సాక్షాధారాలతో విచారణ జరుగుతున్నది. అనేక ఆధారాలు బట్టబయలు అయ్యాయి. గత ప్రభుత్వం పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడి కేంద్రం అండతో రాష్ట్ర ప్రజలకు తీరని నష్టం చేసే ఈ ఒప్పందాన్ని రద్దు చేయాల్సిన కూటమి ప్రభుత్వం రద్దు చేయకపోగా కొనసాగించడం ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడాన్ని ఆమోదించడమే అవుతుంది. గత కొద్ది నెలలుగా ఆలోచిస్తున్నామని, న్యాయ నిపుణులతో మాట్లాడుతున్నామని సన్నాయి నొక్కులు నొక్కిన ముఖ్యమంత్రి నేడు బహిరంగంగా ఒప్పందం కొనసాగిస్తామని ప్రకటించడం శోచనీయం. ఒప్పందం రద్దు చేస్తే పెనాల్టీలు కట్టవలసి వస్తుందని ముఖ్యమంత్రి చెప్పటం వాస్తవ విరుద్ధం. ప్రపంచంలో శ్రీలంక, బంగ్లాదేశ్ తో సహా అనేక దేశాలు అదానీ సంస్థలతో ఒప్పందాలు రద్దు చేసుకున్నాయి. కూటమి ప్రభుత్వం కూడా అనేక కాంట్రాక్టులను తిరగ దోడిరది. కానీ కేంద్రానికి, అదానీకి లొంగిపోయి ఈ ఒప్పందాన్ని కొనసాగించడం రాష్ట్ర ప్రజలకు, విద్యుత్ రంగానికి తీరని హాని కలిగిస్తుంది. ఒప్పందాన్ని రద్దుచేసి ప్రజల్లో విశ్వాసం కల్పించాల్సింది పోయి కార్పొరేట్లకు విశ్వాసం కల్పించే చర్యలకు ప్రభుత్వం పూనుకోవడం సిగ్గుచేటు. అదానీ ఒప్పందం విషయంలో కేంద్రంలోని బిజెపి గతంలో ప్రభుత్వంలో వున్న వైసిపి, నేడున్న టిడిపి, జనసేన కూటమి ఒకే దారిలో నడుస్తున్నాయి. అవినీతిని బయటికి తీస్తానన్న ముఖ్యమంత్రి గత ప్రభుత్వ అవినీతిని కాపాడటానికి పూనుకోవటం వారి ద్వంద వైఖరికి నిదర్శనం. ఈ ఒప్పందాన్ని రద్దు చేయాలని గతంలో ప్రతిపక్షంలో ఉండగా నేటి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ హైకోర్టులో పిల్ కూడా వేశారు. నేడు కూటమి ప్రభుత్వం మాట మార్చి ఆదానీ, జగన్మోహన్ రెడ్డి అవినీతిని కాపాడుతున్నది. మరోవైపు నిన్న శాసన సభలో లోకేష్ జగన్ అవినీతిని కూకటి వేళ్ళతో పెకిలిస్తామని గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉంది. ఇప్పటికైనా ముఖ్యమంత్రి, కూటమి ప్రభుత్వం తమ వైఖరి మార్చుకోవాలి. రాష్ట్రానికి హానిచేసే అదానీ, సెకీ ఒప్పందాన్ని రద్దు చేయాలి. అవినీతి ఒప్పందాలపై విచారణ చేయాలని' సిపిఐ(యం) డిమాండ్ చేసింది.

# మంగళగిరి రూపురేఖలు మారుస్తా

## అభివృద్ధి పనులతో అద్దంలా తీర్చిదిద్దుతా
## గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానన్న మంత్రి లోకేశ్

**గుంటూరు, అక్షిత ప్రతినిధి :**

ఎన్నికల్లో భారీ మెజారిటీతో తనను గెలిపించిన మంగళగిరి వాసులకు జీవితాంతం గుర్తుండిపోయేలా అభివృద్ధి కార్యక్రమాలను రానున్న వంద రోజుల్లో ప్రారంభిస్తున్నట్లు మంత్రి నారా లోకేశ్ తెలిపారు. భూగర్భ డ్రైనేజీ, నడుమూరు ఫ్లై ఓవర్ పనులు, పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నామని చెప్పారు. ఎర్రబాలెంలో జైనుల ఆధ్వర్యంలో నిర్మించిన భగవాన్ మహవీర్ గోశాలను కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. హోలీ సందర్భంగా చిన్నారులకు లోకేశ్ రంగులు పూశారు. అనంతరం రమేశ్ జైన్ ఆధ్వర్యంలో నారా లోకేశ్, పెమ్మసాని చంద్రశేఖర్‌ను మార్వాడీలు ఘనంగా సన్మానించారు. మంత్రి నారా లోకేష్ మంగళగిరి అభివృద్ధి పనులపై కీలక వ్యాఖ్యలు చేశారు. రానున్న వంద రోజుల్లో మంగళగిరి ప్రజలు ఊహించని రేంజ్ లో అభివృద్ధి పనులు ప్రారంభిస్తానని హామీ ఇచ్చారు. రహదారులు, పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తామని ప్రకటించారు. మంగళగిరి ప్రజల రుణం తీర్చుకుంటానని.. రాబోయే ఐదేళ్లలో మంగళగిరి రూపు రేఖలు మారుస్తానని తెలిపారు. మంగళగిరి ప్రజల రుణం తీర్చుకునే బాధ్యత తన మీద ఉందన్నారు. గత ప్రభుత్వం మంగళగిరిని పట్టించుకోకుండా అన్యాయం చేసిందన్నారు. రాబోయే వంద రోజుల్లో మంగళగిరిని పూర్తిగా మార్చేస్తామని వివరించారు. విద్యాశాఖలో తాము చేస్తున్న మార్పులు చూసి అంతా మెచ్చుకుంటున్నట్టు తెలిపారు. ఏపీలోని అన్ని ప్రాంతాల అభివృద్ధి తమ లక్ష్యం అని.. ఏ ప్రాంతం మీద తమకు వివక్ష లేదన్నారు. తమకు గొప్పలు చెప్పుకునే అలవాటు లేదని.. రాబోయే రోజుల్లో ఏపీ రాజధాని పనులు చాలా వరకు పూర్తవుతాయన్నారు.



# రంగుల పండుగ..అందరి జీవితాల్లో ఆనందాన్ని తీసుకురావాలి

## 45వ వార్డు మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్

**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:**



ప్రేమ, ఆప్యాయత, సౌభ్రాతృత్వంకు ప్రతీక అయిన రంగుల పండుగ హోలీ.అందరి జీవితాల్లో ఆనందాన్ని తీసుకురావాలని సూర్యాపేట మున్సిపాలిటీ 45వ వార్డు మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు.శుక్రవారం హోలీ పండుగ సందర్భంగా జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో గల బేబీ మూన్ స్కూల్ నందు లయన్స్ స్ఫూర్తి క్లబ్, బ్యూటీ పార్లర్, టైలర్స్ అసోసియేషన్, మహిళ టీచర్లు ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన హోలీ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. హోలీ పండుగ సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరికీ జీవితాల్లో కష్టాలన్నీ తొలగి జీవితం ఆనందమయం కావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.నేడు అన్ని రంగాలలో మహిళలు ముందుంటున్నారని అన్నారు.హోలీ వేడుకల్లో మహిళలు అందరితో కలిసి పాల్గొని నూతన ఉత్సాహం నింపారు. ఈ కార్యక్రమంలో తన్నీరు ప్రమీల, వర్దేల్లి పద్మలీల, సంఘమిత్ర, చామకూరి పద్మ, మాజీ సర్పంచ్ వాంకుడోతు పద్మ, రోజా, వాసా ఉమరాణి, తోట కవిత,ఇంద్ర, జ్యోతి, అంజలి, మాధవి, విజయలక్ష్మి, మంజుల, హేమ పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేసేది ప్రభుత్వాలే...


**- చట్టం వాళ్ళకి చుట్టమా...?**

**- ఆర్టీఐ కమిషనర్ ల నియామకం పట్లా ఇంతా నిర్లక్ష్యమా...?**

**- ద్వజమెత్తిన ఆర్టీఐ ఆక్టివిస్ట్ ఫోరం చైర్మన్ బత్తుల గణేష్**

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

సమాచార హక్కు చట్టం అమలు విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని ఆర్టీఐ ఆక్టివిస్ట్ ఫోరం చైర్మన్ బత్తుల గణేష్ మండిపడ్డారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడం కోసమే ఎన్నో సంవత్సరాలు పోరాటం చేసి తెచ్చుకున్న చట్టమే ఈ సమాచార హక్కు చట్టం. ఈ చట్టం 2005 లో అమలులోకి వచ్చిందన్నారు. స హ చట్టం అమలులోకి వచ్చి 20 సంవత్సరాలు అయిన కూడా సరిగ్గా అమలు కాకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. అయితే ప్రస్తుతం ప్రభుత్వ అధికారులు పారదర్శకత, జవాబుదారీతనం అనే పదాలకి విలువ లేకుండా చేస్తూ, నిర్లక్ష్యం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.సమాచార హక్కు చట్టం గురించి ప్రజలకి అవగాహన కల్పించే విషయంలో విఫలం చెందారన్నారు. ప్రాథమికంగా ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార బోర్డు ఏర్పాటు విషయం మొదలుకొని, అందులో పొందుపరిచే విషయాల వరకు చాలా చోట్ల వైఫల్యాలు దర్శనమిస్తున్నాయి. ఎక్కడో కొన్ని చోట్ల సమాచార బోర్డు ఏర్పాటు చేసిన సరైన, ప్రస్తుతం ఉన్న అధికారుల పేర్లు, హోదా, ఫోన్ నెంబర్ వరకు ఎప్పుడో అక్కడ విధులు నిర్వహించి వెళ్ళిన వారి పేర్లే దర్శనమివ్వడం విడ్డూరం. ఈ చట్టం మీద ఏదో కొద్ది మందికి అవగాహన ఉండి ఏదైనా సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న కూడా చేసిన అవినీతి అక్రమాల ఎక్కడ బయట పడతాయో అనే భయంతో మా దగ్గర సమాచారం లేదని, ఇవ్వకూడదని, డొంకతిరుగుడు సమాధానాలు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేసే అధికారులే ఎక్కువ ఉన్నారు. కొన్ని చోట్ల అధికారులు పేరుకు మాత్రమే పౌర సమాచార అధికారి, సహాయ పౌర సమాచార అధికారి, అప్పిలెట్ అధికారి గా ఉన్నామా అంటే ఉన్నాము అనే ధోరణిలో బోర్డులకే అంకితమయ్యారు.సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల లోపు సమాచారం ఇవ్వాలని నిబంధనలు ఉన్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. స హ చట్టం విషయంలో చాలా మంది అధికారులకే అవగాహన లేదని, చట్టం ప్రకారం ఏ సెక్షన్లు ఏమి తెలియపరుస్తున్నాయో సరిగ్గా చూడకముందే, తెలుసుకోక ముందే డొంక తిరుగుడు సమాధానాలు పంపడం విడ్డూరమన్నారు. అన్నీ జిల్లాలలో జిల్లా స్థాయిలో సమాచార




హక్కు చట్టం మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలి. ఈ కమిటీలకు జిల్లా కలెక్టర్ చైర్మన్ గా ఉంటారు. కానీ అన్ని చోట్లా పేరుకు మాత్రమే కమిటీ లు పేపర్లు, ఆర్డర్ లకి, జీవో లకి మాత్రమే పరిమితం అయ్యాయి. ఎక్కడ కూడా సరైన విధానంగా అమలు జరగక పోవడం సిగ్గుచేటన్నారు.

### కమిషన్ల నియామకం

సమాచార హక్కు చట్టం అమలు విధానంలో కేంద్రంలో, రాష్ట్రంలో కమిషన్ ఏర్పాటు చట్టంలోని 12,15 నిబంధనల ప్రకారమే ఏర్పాటు కావాల్సిన కమీషనర్ ల నియామకం చేపట్టకపోవడం ఎంత విడ్డూరమో అర్థమవుతుందన్నారు.

### జరిమానాలు, శిక్షలు



పౌరులు ఇచ్చిన దరఖాస్తును తీసుకోవడానికి నిరాకరించిన, ఎక్కువ దరఖాస్తు రుసుము కోరిన, అసంపూర్తి సమాచారం ఇచ్చిన, తప్పుడు సమాచారం ఇచ్చిన సమాచారం ఉన్న రికార్డులు, ఫైల్స్, దరఖాస్తును గాని ద్వంసం చేసిదేనిన, సమాచారం ఇవ్వకుండా అడ్డుకున్న సమాచార హక్కు చట్టం ప్రకారం నేరాలు గా పరిగణిస్తారు. వీటిలో ఏ చర్యకు పాల్పడిన స హా చట్టంలోని సెక్షన్ 20(1) ప్రకారం రోజుకు రూ.250/- నుండి గరిష్ఠంగా రూ.25000/- రూపాయల వరకు జరిమానా విధిస్తారు. దరఖాస్తు దారుడు మొదటి అప్పీల్, రెండవ అప్పీల్ చేసిన కావాలని అధికారులు ఉల్లంఘున చర్యలకి పాల్పడితే చట్టంలోని సెక్షన్ 20(2) ప్రకారం క్రమ శిక్షణ చర్యలు చేపడతారు. దరఖాస్తు దారుడు సమాచారం కోరిన సమయంలో ఏదైనా ఆర్థిక పరమైన నష్టాలు వేస్తే సెక్షన్ 19(8) ప్రకారం కమిషన్ ముందు అన్ని ఆధారాలతో సమర్పిస్తే, ఆ నష్టపరిహారం మంజూరు చేస్తారు. స హ చట్టంలోని సెక్షన్ 23 ప్రకారం కమిషన్ జారీ చేసిన




ఆదేశాలపై దావా వేయరాదు, ఏ న్యాయ స్థానాలు కూడా విచారణ చేపట్టారాదు, ప్రశ్నించకూడదు. అదేవిధంగా సెక్షన్ 21 ప్రకారం దరఖాస్తుదారుడిపై ఎలాంటి దావాలు, న్యాయ విచారణ, చట్టపరమైన చర్యలు తీసుకోకూడదు.

### దరఖాస్తు గోప్యత

దరఖాస్తుదారుడు కావలసిన సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న పేరు, చిరునామా, తదితర వివరాలు గోప్యంగా ఉంచాలి, కాదని దరఖాస్తు దారుడు పేరు, చిరునామా, తదితర వివరాలు నిర్లక్ష్యంగా, ఉద్యేశ పూర్వకంగా బయట పెడితే సంబంధిత అధికారులకు మూడేళ్ల జైలు శిక్ష లేదా రూ.50000/- రూపాయల జరిమానా విధిస్తారు.సమాచార హక్కు చట్టం -2005 సరైన అమలు విధానంలో కృషి చేస్తున్న ఆర్టీఐ ఆక్టివిస్ట్ ఫోరం సంస్థ ముందుండి నడుస్తుందని, సంస్థ నందు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో నూతన కమిటీల నియామకలు చేపట్టినట్లు సంస్థ చైర్మన్ బత్తుల గణేష్ తెలిపారు. చట్టం విషయంలో గాని, అవగాహన విషయంలో గాని, కమిటీల ఏర్పాటు ప్రక్రియ విషయంలో 9951133858 ను సంప్రదించాలని కోరారు. రానున్న రోజుల్లో సమాచార హక్కు చట్టం- 2005 పై విస్తృత పోరాటం చేస్తూ, ప్రజలందరికీ అవగాహనా కల్పిస్తూ అనేక కార్యక్రమాలు చేయుటకు ప్రణాళిక రూపొందించినట్లు, ఈ అవినీతి నిర్మూలన, అవగాహన కార్యక్రమాలకి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు.

# హోలీ ప్రజల జీవితాల్లో రంగుల వెలుగులు నింపాలి...!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**





హోలీ పండుగ ప్రజల జీవితాల్లో రంగుల వెలుగులు నింపాలని... జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.హోలీ పండుగను పురస్కరించుకొని శుక్రవారం జిల్లాలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సంబరాల్లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, మీడియా ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొని ఆనందోత్సవాలతో రంగుల పండుగను జరుపుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒకటి చేసే ఈ హోలీ పండుగ వేడుకలు ప్రజలందరి జీవితాలలో సంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ హోలీ పండుగను జిల్లా ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు.ఈ వేడుకలో ఆర్డీఓ గోపీరాం, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది, క్యాంపు కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొని కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి రంగు బొట్టు పెట్టారు. అలాగే వారందరూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు. అనంతరం అలాయ్ బలాయ్ తీసుకొని ధూం ధాంగా సంబరాలు చేసుకున్నారు.

# మూడవ రోజు కొనసాగుతున్న నిరసన దీక్షలు



**చింతలపాలెం అక్షిత ప్రతి**

సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రం బస్టాండ్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద %వీ౹౹ూ% మండల అధ్యక్షులు కణితి ప్రశాంత్ మాదిగ ఆధ్వర్యంలో మూడవరోజు దీక్ష కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.%ూజ% రిజర్వేషన్ల వర్గీకరణ చట్ట రూపం దాల్చే వరకు తెలంగాణలో గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 ఉద్యోగ ఫలితాలను నియమాకాలను వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగా ఆదేశాల మేరకుచింతలపాలెం మండల కేంద్రంలో %వీ౹౹ూ% నిరసన దీక్ష కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ నిరసన దీక్ష కార్యక్రమంలో చింత్రాల బాలచంద్రు,పేరుపొంగు శ్రీను,ప్రభాకర్ ,సోమయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# బచ్చన్నపేట మండలంలోని పల్లెలో హోలీ సంబరాలు...

**జనగామ/బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండల వ్యాప్తంగా ప్రేమ ఆప్యాయత ఆనంద ఉత్సాహాల మధ్య చిన్న పెద్ద తేడా లేకుండా శాంతికి సౌభ్రాతృత్వానికి ప్రతీక, కొత్త వసంతానికి స్వాగతం పలుకుతూ... హోలీ పండుగ తమ జీవితాల్లో మరెన్నో సప్తవర్ణ శోభితం చేయాలని రంగుల హరివిల్లు నింపాలని ప్రతి ఒక్కరు ఆనంద ఉత్సాహాల మధ్య హోలీ పండుగ సంబరాలు జరుపుకుంటూ... రంగుల హరివిల్లు విరజల్లుతూ... రసాయనాలు



కలిపిన రంగులను పూసుకోకుండా పకృతి సిద్ధమైన రంగులను వాడమే ఉత్తమమని హోలీని సురక్షితంగా జరుపుకోవాలని ఆశిస్తూ ప్రతి ఒక్కరికి హోలీ పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సంబరాల్లో ఆల్ గోట్ మురళి, రవి, నిహాన్ గౌడ్, ఉదయ్, రాజేష్, సందీప్, శ్రీకాంత్, దినేష్, మన్విత్, యశ్వంత్, బంటి, రాజు, బిట్టు, విష్ణు, హర్షవర్ధన్, లియాన్స్, గీతిక శ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# బీరప్ప కామ రాతి పండుగకు 1,16,116 విరాళం...!

**దైవభక్తి చాటుకున్న మాజీ సర్పంచ్ మేకల కవిత రాజు...!!**



**జనగామ/ బచ్చన్నపేట/ తమ్మడపల్లి, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం తమ్మడ పల్లి గ్రామంలో శ్రీ బీరప్ప కామరతి పండుగ సందర్భంగా దైవభక్తి చాటుకున్న తాజా మాజీ సర్పంచ్ మేకల కవితా రాజు... ఒక లక్ష 16 వేల116 రూపాయలు అందజేశారు.పెద్ద కురుమ మేకల మల్లేశం, పెద్ద గొల్ల అబ్బసాని కుమారస్వామి, షారి కురుమ బెజాడి రామచంద్రం, షారి గొల్ల బాదం రాములు,బెజాడి నాగరాజు, సనిక రాజు, బాదం శ్రీనివాస్, అబ్బసాని వేణు, బాదం మల్లయ్య, జన్నె సిద్ధులు, అబ్బసాని లక్ష్మణ్, మేకల బాబు, మేకల వీరస్వామి, స్థానిక కనకరాజు, మేకల బీరయ్య, అబ్బసాని అంజి, పయ్యావుల శ్రీను, బెజాడి మల్లేశం, మేకల మహేష్, ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, గొల్ల కురుమ కుల బంధువులు అందర్నీ చల్లగా చూడాలని ఆ దేవుళ్లకు ప్రత్యేక మొక్కలను చెల్లించారు.

# ఎమ్మెల్సీ కవితకు పుట్టినరోజు శుభాకాంక్షలు- తెలిపిన మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి,

**అక్షిత ప్రతినిధి, ఆర్మూర్**



ఆర్మూర్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత,పుట్టినరోజు సందర్భంగా ఆర్మూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి, ఆమె నివాసానికి వెళ్లి పూల బొకే ఇచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భగవంతుడు మంచి ఆరోగ్యంతో పాటు ఆయుష్ ను కూడా ఇవ్వాలని కోరుకున్నారు. రాజకీయపరంగా రాబోయే రోజులుమనకు అనకూలంగా మంచి రోజులు వస్తాయని అన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY


# వికసిత భారత్ పది శాతం మందికేనా?

## సంపాదకీయం...

**పాలకుల మాటలకు, ప్రజల వాస్తవ జీవితాలకు పొంతనే లేదు. ప్రపంచ మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా, వికసిత భారత్‌గా ఎదిగిపోతున్నామని పాలకులు చెబుతుంటే, 140 కోట్ల మందిలో వంద కోట్ల మంది భారతీయుల దగ్గర కొనడానికి డబ్బులు లేవని, మరో 30 కోట్ల మంది ఉన్నత మధ్యతరగతి వర్గం తమ దగ్గర వున్న కొద్దిపాటి డబ్బును ఖర్చు చేయడానికి భయపడుతున్నారని బ్లూమ్ వెంచర్స్ అనే పెట్టుబడుల సంస్థ తాజా సర్వే తేల్చింది. దేశ పాలకులు అనుసరించిన నూతన ఆర్థిక విధానాల వల్ల దేశంలో వినియోగదారుల కొనుగోలు శక్తి పెరగకపోగా, అందుకు విరుద్ధంగా కొద్దిమంది సంపన్నుల వద్దే సంపద మరింతగా పోగుబడిందని ఈ అధ్యయనం చెప్పింది. 1990లో జాతీయ ఆదాయంలో 10 శాతం మంది దగ్గర దేశ సంపదలో 34 శాతం సంపద ఉండగా, ప్రస్తుతం 57.7 శాతానికి చేరుకుంది. నరేంద్ర మోడీ పాలనలో ఈ ధోరణి మరింతగా పెరిగింది. సంపద కేంద్రీకరణతో పాటు, ప్రకృతి వనరులు, ప్రభుత్వ ఆస్తులు కొద్దిమంది ఆస్తిగా మారి, అత్యధికమంది ఆస్తి లేని వారుగా దిగజారారు. అందువల్ల దేశంలో మూడు విభిన్న ఆర్థిక తరగతులు ఏర్పడ్డాయని ఈ సర్వే చెప్పింది. ఈ వాస్తవ పరిస్థితిని కప్పిపుచ్చేందుకు కోట్ల మందిని కుంభమేళాలో పుణ్యం కోసం ముంచుతున్నారు.**

### మూడు భిన్న ఆర్థిక వ్యవస్థలు

దేశ జనాభాలో 46 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. అయితే జాతీయ ఆదాయంలో ఈ రంగం వాటా మాత్రం కేవలం 15 శాతం. స్వాతంత్ర్యానంతరం పాలకులు గ్రామీణ ప్రాంతంలో అత్యధికంగా వున్న సన్న, చిన్నకారు రైతులను, వ్యవసాయ కూలీలను, వృత్తిదారులను గాలికి వొదిలేసి భూస్వాముల సేవలో తరించారు. దీని ఫలితంగా 1964లో జాతీయ ఆదాయంలో వ్యవసాయం వాటా 48 శాతం వుండగా, 2024 నాటికి 15 శాతానికి పడిపోయింది. ప్రజల కొనుగోలు శక్తి పెంచడంలో భూ పంపిణీ




కీలకమైంది. ఆ దిశగా పాలకుల చర్యలు నామమాత్రమే. పాలకులు అనుసరించిన విధానాల వల్ల మూడు విభిన్న ఆర్థిక తరగతులు ఏర్పడ్డాయని బ్లూమ్ వెంచర్స్ నివేదిక తెలిపింది. అవి ఒకటి, సంపన్నులుబీ ఏ సరుకునైనా ఎంతటి ఖరీదైనా కొనగలిగిన అత్యున్నత తరగతి. రెండు, ఊగిసలాటలో వున్న ఉన్నత మధ్యతరగతి. మూడు, మనుగడ కోసం పోరాడుతున్న కోట్లాది శ్రామికవర్గం. మొదటి తరగతిలో 13 లేదా 14 కోట్ల మంది సంపన్నులు. వీరిని ఒక దేశంగా పరిగణిస్తే ప్రపంచ జనాభాలో పదవ దేశంగా, తలసరి ఆదాయంలో 63వ దేశంగా వుంటారు. వీరి వద్ద మాత్రమే అత్యంత కొనుగోలు శక్తి వుంది. ఈ కొద్దిమంది కొనుగోలు పైనే కీలకమైన వ్యాపార సంస్థలు ఆధారపడి ఉన్నాయి. వీరిని ఆకర్షించగలిగే వాటినే ఉత్పత్తి చేయడం, ప్రచారం చేయడం పెరిగింది. వీరి వల్ల ఖరీదైన బ్రాండ్ల అమ్మకాలు పెరిగాయి. వీటి అమ్మకాల్లో భారీగా ఆఫర్లు ఇవ్వడం కంటే, నాణ్యమైన, ఆకర్షణీయమైన ఉత్పత్తులను మెరుగుపరిచి, సంపన్నులకు దగ్గరయ్యేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి. దేశంలో పెరుగుతున్న అల్ట్రా లగ్జరీ గేటెడ్ హౌసింగ్, ఖరీదైన ఫోన్ల అమ్మకాలు పెరగడం, పెళ్ళిళ్లకు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం ఇందుకు నిదర్శనం. 2015లో బ్రాండెడ్ కంపెనీల ఉత్పత్తుల అమ్మకాలు, 70 శాతంగా వుంటే 2022 నాటికి 90 శాతానికి పెరగడం ఇందులో భాగమే. జనాభాలో ఈ 10 శాతంగా ఉన్న వీరు ఎలాంటి ఆలోచన లేకుండా, ఇష్టానుసారంగా ఖర్చు చేయగలిగిన వినియోగదారులు.

ఇక రెండో తరగతికి చెందిన వినియోగదారులు కష్టపడి సంపాదించిన డబ్బును ఖర్చు చేయడానికి ఊగిసలాడుతున్నవారు. నూతన ఉపాధి అవకాశాల ద్వారా కొంత సొమ్ము పోగేసుకున్నప్పటికి భవిష్యత్ వారిని ఆందోళనకు గురిచేస్తున్నది. ముఖ్యంగా ఉద్యోగ భద్రత, పిల్లల చదువులు, ఆరోగ్యం, రోజువారి ఖర్చులు, నివాసం, వృద్ధాప్యం ఇలా అనేక అంశాలు వీరి కొనుగోలును తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. కోవిడ్ తర్వాతి పరిణామాలు వీరి జీవితాలను మరింత ఆందోళనకరంగా మార్చాయి. కోవిడ్ తర్వాత భారత దేశంలో ఆర్థిక పునరుత్తేజం ఆంగ్ల అక్షరం 'కె' ఆకారంలో ఉందన్న దీర్ఘకాలపు అభిప్రాయాలను ఈ నివేదిక బలపరుస్తుంది. ఈ కాలంలో ధనికులు మరింత ధనికులు అయ్యారు, పేదలు కొనుగోలు శక్తిని కోల్పోయారు.

వాస్తవానికి, ఈ పరిణామం కోవిడ్ కంటే ముందే ప్రారంభం అయింది. దేశంలో ఆర్థిక అసమానతలు వేగంగా పెరుగుతూనే ఉన్నాయి. గత 11 సంవత్సరాల మోడీ పాలనలో కార్పొరేట్లకు ప్రభుత్వ రాయితీలు, సహాయం భారీగా పెరిగి, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు, ప్రజా సంక్షేమ పథకాలకు కోతలు వేయడంతో దేశంలో వినియోగం మరింతగా పడిపోయింది. కొనుగోలే లేనప్పుడు పొదుపు అనేది వుండదు. మన దేశ ప్రజల ఆర్థిక పొదుపు 2000 సంవత్సరంలో 10.1 శాతం వుండగా, 2023 నాటికి 5.1 శాతానికి పడిపోయింది. మన పొరుగు ఆసియా దేశాల ప్రజలు 30 శాతం, చైనా ప్రజలు 44 శాతం పొదుపు చేస్తున్నారు. ఈ మధ్యతరగతి తమ జీవిత అవసరాల కోసం అప్పులపై ఆధారపడుతున్నారు. విద్యార్థుల నుండి ఫించన్‌దారుల వరకు రకరకాల యాప్‌లతో రుణాలు ఇచ్చే సంస్థలు పెరిగాయి. ఆన్‌లైన్ లోనింగ్ యాప్‌లు యువతలో బలమైన పట్టును సాధించుకున్నాయి. అనేక దుష్పరిణామాలు జరుగుతున్నాయి. కోవిడ్ తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల కోసం ఖర్చు చేయడం తగ్గించుకున్నాయి. ఇందులో భాగంగా ప్రజలకు తేలిగ్గా అందుబాటులోకి వచ్చిన జామీను అక్కరలేని రుణాల విషయంలో రిజర్వ్ బ్యాంక్ కఠినంగా వ్యవహరించింది. 2023 ఆగస్టులో ఇలాంటి రుణాల వాటా 24 శాతం వుండగా 2024 జూన్ నాటికి 15 శాతానికి తగ్గిపోయింది. దేశంలో కొత్తగా పుట్టుకొస్తున్న ఆశావహులైన వినియోగదారుల వర్గం ఇలాంటి రుణాల వల్లనే పుట్టుకొచ్చింది. ఆ రుణాలను కట్టడి చెయ్యడం వినియోగాన్ని ప్రభావితం చేసింది. భారతదేశంలో అందుబాటులో ఉన్న నివాస గృహాల మార్కెట్ ఐదేళ్ల కిందట 40 శాతం ఉండేది. అది ప్రస్తుతం 18 శాతానికి పడిపోయింది. రియల్ ఎస్టేట్ వ్యాపారాలు బాగా క్షీణించాయి. భారతదేశపు వినియోగ దారుల మార్కెట్‌కు మూల స్తంభంగా ఉన్న మధ్య తరగతి వర్గాన్ని పీల్చి పిప్పి చేశారని, వారి ఆదాయం చాలా కాలం నుంచి ఎదుగు బొదుగు లేకుండా ఉందని మార్సెల్లస్ ఇన్వెస్ట్‌మెంట్స్ మేనేజర్లు రూపొందించిన మరో నివేదిక చెబుతోంది. మోడీ పాలనలో దేశంలో పన్ను చెల్లిస్తున్న వారిలో 50 శాతం ప్రజల ఆదాయం స్తబ్ధతగా ఉంది. "ఆర్థికంగా పెరుగుతున్న భారం మధ్య తరగతి ప్రజల పొదుపును దాదాపు ఖాళీ చేసింది. భారత దేశంలో కుటుంబాల నికర పొదుపు 50 సంవత్సరాల కనిష్ట స్థాయికి చేరుకుంటోందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పదే పదే హెచ్చరిస్తూ వస్తోంది. దీని వల్ల మధ్య తరగతి ప్రజలు వినియోగించుకునే వస్తువులు, సేవలకు డిమాండ్ రానున్న రోజుల్లో భారీగా పడిపోతుందని" ఆ నివేదిక చెప్పింది. సేవా రంగం మన జాతీయ ఆదాయంలో కీలకంగా ఉంది.

## గ్రూప్-1 పరీక్ష ఫలితాల్లో 532.5 మార్కులు సాధించిన తేజస్విని సన్మానించిన ఎమ్మెల్యే



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పశ్చిమ నియోజవర్గ పరిధిలోని 57 వ డివిజన్ పరిధిలో గాంధీనగర్ కాలనీకి చెందిన జిన్నా విజయ్ పాల్ రెడ్డి హేమలత దంపతుల కుమార్తె తేజస్విని రెడ్డి ఇటీవలే విడుదలైన గ్రూప్ -1 పరీక్ష ఫలితాల్లో 532.5 మార్కులు సాధించగా విషయం తెలుసుకున్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శుక్రవారం వారి ఇంటికి తేజస్విని ప్రత్యేకంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో గ్రూపు-2 మొదటి ప్రయత్నంలోని మండల పంచాయతీ గా ఎంపికైన విషయం పట్ల ఎమ్మెల్యే నాయిని హర్షం వ్యక్తం చేశారు. ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని, భవిష్యత్ లో తేజస్వినికి అండగా నిలుస్తామని ఎమ్మెల్యే నాయిని హామీ ఇచ్చారు. కూతురు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మంచి ఫలితాలకు అవకాశం ఇచ్చేలా పాటుపడిన తేజస్విని తల్లిదండ్రులను అభినందించారు. స్థానిక నాయకులు హనుమకొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్ యాదవ్, నాయిని లక్ష్మా రెడ్డి ,డివిజన్ వాసులు శ్రీనివాస్ రావు, రగోత్తం రావు, యాదగిరి గౌడ్, విఠల్ రెడ్డి, చేరలు, సతీష్, బాషా, అనిల్ తదితరులు ఉన్నారు.

## బడ్జెట్లో విద్యా పథకానికి నిధులు మంజూరు చేయాలి

**-మోదేపల్లి కృష్ణమాచారిజాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**




ఈనెల 19న తెలంగాణ అసెంబ్లీ లో ప్రవేశపెట్టబోవు సర్వతిక బడ్జెట్లో విద్యార్థుల ఫీజు రీయంబుర్స్మెంట్ స్కాలర్షిప్స్ విదేశీవిద్యా పథకానికి దరఖాస్తు చేసుకున్న బీసీ విద్యార్థులందరికి స్కాలర్షిప్ లు మంజూరు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదేపల్లి కృష్ణమ చారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రాష్ట్ర సంక్షేమ పథకాలలో విద్యార్థుల ఫీజు రియంబుర్స్మెంట్ స్కాలర్షిప్స్ పథకం కూడా అతి ముఖ్యమైనదని ప్రపంచ వ్యాప్తంగా దేశాలు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలంటే కేవలం విద్యతోనే సాధ్యమని అటువంటి విద్య పేద విద్యార్థులకు అందాలి అంటే గత 3 సవత్సరాలుగా పెండింగ్లో ఉన్న అన్ని కోర్స్ ల విద్యార్థులకు ఈ బడ్జెట్లో తప్పకుండా నిధులు కేటాయించ్చాలని కేబినెట్లో విద్యాశాఖ మంత్రిని నియమించాలని అలాగే విదేశీ విధ్యాపథకానికి దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల అందరికి స్కాలర్షిప్ లు అందజేసి వారి భవిషత్ కు పునాదులు వేయాలన్నారు. ఈ బడ్జెట్లో విద్యా పథకానికి నిధులు మంజూరు చేయకపోతే బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్



## షఫీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును సబ్ రిజిస్టర్ కార్యాలయ అధికారి ఎండి షఫీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం తన నివాసం వద్ద ఏర్పాటు చేశారు. ఇఫ్తార్ అనంతరం ముస్లిం సోదరులకు విందును ఏర్పాటు చేశారు. మిర్యాలగూడ పట్టణంకు చెందిన ముస్లిం మత పెద్దలు, వివిధ మసీద్ కమిటీల అధ్యక్షులు, పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు తరలివచ్చారు. కార్యక్రమంలో మఫ్టీ రియాజ్, మౌలానా వలివుల్లా, ముఫ్టి జావీద్, అతికుర్రహ్మాన్, మహమ్మద్ అలీ, మహమ్మద్ ఫజల్, మహమ్మద్ ఫరూక్, షేక్ జావిద్, షేక్ ఇస్మాయిల్, షేక్ ఎజాస్, మహమ్మద్ ఫెరోజ్ మహమ్మద్ అర్షద్, అమీర్, ఖాజా, ఖలీద్, సమీ ఖాద్రి, మాజీ కౌన్సిలర్ సలీం, మొయిాజ్, గయాస్, యూనస్ పాల్గొన్నారు.



www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# ఆట



# ఢిల్లీ కొత్త కెప్టెన్ గా అక్షర్ పటేల్

## అక్షర్ వైపే మొగ్గు చూపిన ఢిల్లీ యాజమాన్యం

**అక్షిత ప్రతినిధి :**

ఐపీఎల్ జట్టు ఢిల్లీ క్యాపిటల్స్ తమ నూతన జట్టును ప్రకటించింది. స్టార్ ఆల్ రౌండర్ అక్షర్ పటేల్ ను సారథిగా నామినేట్ చేసింది. గతేడాది మెగావేలానికి ముందు రూ.18 కోట్లతో తనను రిటైన్ చేసుకున్న ఢిల్లీ.. అతనిపై నమ్మకం ఉంచి, కెప్టెన్ గా నియమించింది. ఇక గతేడాది వేలంలో రూ.14 కోట్లకు కొనుగోలు చేసిన కేఎల్ రాహుల్ ను సారథిగా నియమిస్తారని అందరూ భావించినా, ఢిల్లీ యాజమాన్యం అక్షర్ వైపే మొగ్గు చూపింది. గురువారమే కెప్టెన్సీ ప్రకటనకు సంబంధించి యాడ్ ను రూపొందించింది. సీఐడీ తరహాలో కెప్టెన్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్మెంట్ పేరుతో సీఐడీ సీరియల్ హీరోతోపాటు ఇద్దరు ప్రముఖ సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లతో వీడియోను రూపొందించింది. శుక్రవారం కెప్టెన్ ప్రకటన ఉంటుందన్నట్లుగా పేర్కొంది. దానికి తగ్గట్లుగానే చెప్పిన సమయం మేరకు జట్టు సారథిని ప్రకటించింది. 2019 నుంచి నిలకడగా ఢిల్లీకి ఆడుతున్న అక్షర్.. గతేడాది నుంచి భారత జట్టుకు టీ20లో వైస్ కెప్టెన్ గా వ్యవహరిస్తున్నాడు. గతేడాది టీ20 ప్రపంచకప్ ను భారత్ ను సాధించడంతోపాటు ఇంకా ఎన్నో ద్వైపాక్షిక సిరీస్ లను భారత్ సాధించడంలో ప్రముఖ పాత్ర పోషించాడు. తనను సారథిగా నియమించిన జట్టు యాజమాన్యానికి అక్షర్ థాంక్స్ చెప్పాడు. ఇది తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు, జట్టులో అనుభవం గల ఆటగాళ్లు ఉండటంతో కొత్త బాధ్యత తనకేమీ కష్టం కాబోదని ఆత్మ విశ్వాసం వ్యక్తం చేశాడు. ఢిల్లీ జట్టులోనే తను క్రికెటర్ గా ఎదిగానని, ఇప్పుడు జట్టును లీడ్ చేసే అవకాశం రావడం తన అదృష్టమని పేర్కొన్నాడు. మరోవైపు కెప్టెన్ గా ఎన్నికైన అక్షర్ కు జట్టు సహ యజమాని పార్థ్ జిందాల్ విషెస్ చెప్పాడు. క్రికెటర్ గా అక్షర్ పరిణామం చెందడం దగ్గరగా చూశానని, సారథిగా కూడా తను రాణించగలడని విశ్వాసం వ్యక్తం చేశాడు. గత కొంతకాలంగా ఢిల్లీ జట్టులో ప్రధాన సభ్యునిగా అక్షర్ ఎదిగాడు. గతేడాది జట్టు నుంచి మాజీ కెప్టెన్ రిషభ్ పంత్ వెళ్లిపోవడంతో కెప్టెన్సీ లోటు ఏర్పడింది. దీన్ని భర్తీ చేసుకునేందుకు ఢిల్లీ యాజమాన్యం వేచి చూసింది. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ముగిసేవరకు వేచి చూసిన టీమ్ యాజమాన్యం.. శుక్రవారం సారథిని ప్రకటించింది. క్యాపిటల్స్ తరపున ఈ ఏడాది ఏడో సీజన్ ను అక్షర్ ఆడుతున్నాడు. ఓవరాల్ గా 31 ఏళ్ల అక్షర్ కు ఐపీఎల్లో అద్భుతమైన రికార్డు ఉంది. ఇప్పటివరకు తను 150 ఐపీఎల్ గేమ్స్ ఆడాడు. 131 స్ట్రైక్ రేట్ తో 1653 పరుగులు సాధించాడు. అలాగే 7.28 ఎకానమీ రేటుతో 123 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఢిల్లీకి ఆది నుంచి ప్రాతినిధ్యం వహిస్తుండటంతోపాటు సీనియర్ ప్లేయర్ కావడం, టీమిండియా వైస్ కెప్టెన్ గా కూడా అనుభవం ఉండటంతో అతని వైపే ఢిల్లీ యాజమాన్యం మొగ్గు చూపింది.

ఇటీవల లిమిటెడ్ ఓవర్ ఫార్మాట్లో రాహుల్ కంటే కూడా అక్షరే ముందు వస్తుండటంతో అతనికే కెప్టెన్సీ పగ్గాలు అప్పజెప్పినట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2025 మార్చి 22 నుంచి ప్రారంభం అవుతుండగా, ఢిల్లీ తొలి మ్యాచ్ విశాఖపట్నంలో ఈనెల 24న లక్నో సూపర్ జెయింట్స్ తో జరుగుతుంది.



ఈనెల 17 నుంచి ఢిల్లీలో మూడు రోజులపాటు ట్రైనింగ్ క్యాంపు నిర్వహించి, ఆ తర్వాత వైజాగ్ వెళతారు. తాజా ప్రకటనతో ఐపీఎల్ లోని అన్ని జట్ల కెప్టెన్సీ ప్రకటన పూర్తి అయింది.

# సంపదలోనూ వరుణ్ 'చక్రవర్తి'నే!

**అక్షిత ప్రతినిధి :**

ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ లీగ్ అయిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025 సీజన్ మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. మే 25న ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. మే 18 వరకు లీగ్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఐపీఎల్ 2025లో మొత్తం 70 లీగ్ మ్యాచ్‌లు ఉన్నాయి. ఆ తర్వాత మే 20న క్వాలిఫయర్ మొదటి మ్యాచ్ జరుగుతుంది. మే 21న ఎలిమినేటర్ మ్యాచ్ జరుగుతుంది. మే 23న క్వాలిఫయర్ 2వ మ్యాచ్ జరుగుతుంది. మే 25న ఫైనల్ మ్యాచ్ జరగనుంది.ఇటీవల ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో అద్భుతమైన బౌలింగ్ తో అదరగొట్టిన మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిపై అందరిచూపు ఉంటుంది. తన స్పిన్ మాయాజాలంతో భారత్ కు అద్భుత విజయాలు అందించిన వరుణ్ చక్రవర్తి ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు తరఫున ఆడుతున్నారు. రాబోయే ఐపీఎల్ సీజన్ లో దుమ్మురేపడానికి సిద్ధమవుతున్నాడు. అయితే, వరుణ్ చక్రవర్తి పేరుకే కాదు సంపాదనలోనూ చక్రవర్తినే. ఒక ఆర్కిటెక్ట్ నుంచి భారత క్రికెట్ ఆటగాడిగా మారిన అతని ప్రయాణం అసాధారణమైనది. ఇటీవల ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో అద్భుతమైన ఆటతీరును కనబరిచిన అతను ఛాంపియన్స్ ట్రోఫీ భారత జట్టులో చోటు దక్కించుకున్నాడు. 2018లో తమిళనాడు ప్రీమియర్ లీగ్‌లో (టీఎన్‌పీఎల్) చోటు దక్కించుకుని అదరగొట్టడంతో 2019లో ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్ అతడిని రూ.8.40 కోట్లకు కొనుగోలు చేసింది. ఆ తర్వాత కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) జట్టులో చేరిన తర్వాతే స్పిన్నర్‌గా నిలదొక్కుకున్నాడు. కోల్‌కతా జట్టులో నిలకడగా రాణిస్తుండటంతో గత ఐపీఎల్ వేలంలో రూ.12 కోట్లకు ఆ జట్టు అతడిని రిటైన్ చేసుకుంది. గత రెండు సీజన్లుగా 20 వికెట్లకు పైగా తీసిన అతను కేకేఆర్ బౌలింగ్ విభాగంలో కీలకంగా మారాడు. వరుణ్ చక్రవర్తి 2021లో శ్రీలంకతో జరిగిన అంతర్జాతీయ మ్యాచ్‌లో అరంగేట్రం చేశాడు. ఆ తర్వాత 18 టీ20 మ్యాచ్‌లు ఆడి 7 వికెట్లకు పైగా ఎకానమీ రేటుతో 33 వికెట్లు తీశాడు. అతనికి ఇంకా బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ లేనప్పటికీ, అతను ఒక అంతర్జాతీయ మ్యాచ్‌లో పాల్గొన్నందుకు రూ.1 లక్ష సంపాదిస్తున్నాడు. అలాగే, వరుణ్ చక్రవర్తి లోగో, ఆసిక్స్, విజనరీ 11, కోలెక్సియన్ వంటి బ్రాండ్‌లను ప్రమోట్ చేస్తున్నాడు. ఒక బ్రాండ్ ఒప్పందానికి రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు తీసుకుంటున్నాడు. వరుణ్ చక్రవర్తి గ్యారేజీలో విలువైన కార్లు కూడా ఉన్నాయి. చక్కటి డిజైన్, అధునాతన సాంకేతికతకు పేరుగాంచిన ఆడి క్యూ3, బీఎండబ్ల్యూ ఎక్స్1 కార్లు ఉన్నాయి. క్రిక్ ట్రాకర్ ప్రకారం వరుణ్ చక్రవర్తి అంచనా నికర విలువ రూ.40 కోట్లుగా ఉంది. వస్తుంది.

# ఫైనల్లోకి ముంబై ఇండియన్స్

## గుజరాత్ జెయింట్స్ పై 47 పరుగులతో విజయం

**అక్షిత ప్రతినిధి :**

డబ్ల్యూపీఎల్ లో మాజీ చాంపియన్ ముంబై ఇండియన్స్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. అన్నిరంగాల్లో అద్భుత ప్రదర్శన కనబర్చిన ముంబై.. గురువారం జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్ లో గుజరాత్ జెయింట్స్ పై 47 పరుగులతో విజయం సాధించింది. ముంబైలోని బ్రబౌర్న్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 213 పరుగులు చేసింది. ఓపెనర్ హీలీ మథ్యూస్ (50 బంతుల్లో 77, 10 ఫోర్లు, 3 సిక్సర్లు), వన్ డౌన్ బ్యాటర్ నాట్ స్కివర్ బ్రంట్ (41 బంతుల్లో 77, 10 ఫోర్లు, 2 సిక్సర్లు) మెరుపు అర్ధ సెంచరీలతో టాప్ స్కోరర్లుగా నిలిచారు. వీరిద్దరూ రెండో వికెట్ కు 133 పరుగులు జోడించడంతో ముంబై భారీ స్కోరు సాధించింది. బౌలర్లలో డానియెల్ గిబ్సన్ కు రెండు వికెట్లు దక్కాయి. భారీ టార్గెట్ ను చూసి బెంబేలెత్తిపోయిన గుజరాత్.. ఛేజింగ్ లో చేతులెత్తేసింది. 19.2 ఓవర్లలో 166 పరుగులకు ఆలౌటై, ఓడిపోయింది. ఓపెనర్ గిబ్సన్ (34) బ్యాటింగ్ లోనూ రాణించి, టాప్ స్కోరర్ గా నిలిచింది. బౌలర్లలో హీలీ మథ్యూస్ 3, అమెలియా కెర్ రెండు వికెట్లతో సత్తా చాటారు. ఈ విజయంతో ముంబై ఫైనల్ కి అర్హత సాధించింది. శనివారం (మార్చి 15న) ఇదే వేదికపై జరిగే తుదిపోరులో రెండుసార్లు ఫైనలిస్టు ఢిల్లీ క్యాపిటల్స్ ను ఢీకొననుంది. ముంబై విజయం సాధించింది అంటే బ్యాటర్ల ప్రతిభతోపాటు ఆరంభంలోనే మంచి పార్ట్నర్ షిప్ లను నమోదు చేయడంలోనే అనడంలో ఎలాంటి సందేహం లేదు. స్టార్టింగ్ లోనే యస్తిక భాటియా (15) ఔటైనా, బ్రంట్ తో కలిసి హీలీ తన జోరును కొనసాగించింది.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# బిజినెస్..

# రాబోయేది కోతల కాలమే!

## ఇంకా తగ్గనున్న వడ్డీరేట్లు

## వచ్చే ద్రవ్యసమీక్షల్లో రెపోరేటు 75 బేసిస్ పాయింట్లు దిగిరావచ్చన్న అంచనాలు

## ఈ ఆర్థిక సంవత్సరం ద్రవ్యోల్బణం

## రిజర్వ్ బ్యాంక్ ఆమోదయోగ్య స్థాయిలోనే తాజా నివేదికలో ఎస్బీఐ రిసెర్చ్ వెల్లడి

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

రాబోయే ద్రవ్యసమీక్షల్లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కీలక వడ్డీరేట్లను గట్టిగానే కోత పెట్టవచ్చని ఎస్బీఐ రిసెర్చ్ ఎకోరాప్ తమ తాజా నివేదికలో అంచనా వేసింది. ఈ ఏడాది ఏప్రిల్, జూన్, అక్టోబర్ నెలల్లో జరిగే ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షల్లో రెపోరేటును 25 బేసిస్ పాయింట్ల చొప్పున మొత్తం 75 బేసిస్ పాయింట్లు తగ్గించే వీలుందని చెప్తున్నది. గత నెల జరిగిన ద్రవ్యసమీక్షలో దాదాపు ఐదేండ్ల తర్వాత రెపోరేటును ఆర్బీఐ పావు శాతం తగ్గించిన విషయం తెలిసిందే. అంతకుముందు 2020 మే నెలలో చివరిసారిగా తగ్గించారు. ఇప్పుడు రెపోరేటు 6.25 శాతంగా ఉన్నది. కరోనాతో దిగాలుపడిన దేశ ఆర్థిక వ్యవస్థను ఉత్తేజపర్చేందుకు వడ్డీరేట్లను పెద్ద ఎత్తున తగ్గిస్తూపోయిన ఆర్బీఐ.. ఆ తర్వాత ద్రవ్యోల్బణం అదుపు పేరిట వరుసగా పెంచుతూపోయింది. దీంతో 6.50 శాతానికి చేరింది. అయితే వచ్చే ద్రవ్యసమీక్షల్లో వడ్డీరేట్లు తగ్గుతాయన్న సంకేతాలను అప్పటి ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఇచ్చారు. అందుకు తగ్గట్టే దాస్ తర్వాత వచ్చిన కొత్త గవర్నర్ సంజయ్ మల్హోత్రా.. ఫిబ్రవరిలో చేపట్టిన తన మొదటి ద్రవ్యసమీక్షలోనే 25 బేసిస్ పాయింట్లు తగ్గించారు. ఈ క్రమంలో వచ్చే ఏప్రిల్, జూన్ ద్రవ్యసమీక్షల్లోనూ వడ్డీరేట్లు 25 బేసిస్ పాయింట్ల చొప్పున తగ్గవచ్చని, ఆగస్టులో విరామం ఇచ్చి అక్టోబర్ సమీక్షలో మళ్లీ 25 బేసిస్ పాయింట్లు తగ్గించవచ్చని ఎస్బీఐ రిసెర్చ్ అంచనా వేస్తున్నది. ఇలా ఈ ఏడాది కనీసం 75 బేసిస్ పాయిట్లంటైనా రెపోరేటు తగ్గుతుందన్న విశ్వాసాన్ని వెలిబుచ్చుతున్నది.

### 4.7 శాతానికి ద్రవ్యోల్బణం

ద్రవ్యోల్బణం అదుపులోకి వస్తుండటం వడ్డీరేట్ల కోతలకు కలిసొస్తున్నదని ఎస్బీఐ రిసెర్చ్ చెప్తున్నది. ఈ జనవరి-మార్చిలో వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం 3.9 శాతానికి తగ్గవచ్చని, మొత్తం ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) 4.7 శాతానికి పరిమితం కావచ్చని పేర్కొంటున్నది. వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26) సైతం 4-4.4 శాతం శ్రేణిలోనే ఉండవచ్చంటున్నది. దీంతో ఆర్బీఐ ఆమోదయోగ్య స్థాయిలోనే ద్రవ్యోల్బణం గణాంకాలుండటం వల్ల వడ్డీరేట్ల కోతలను ఇంకా ఆశించవచ్చని అంటున్నది. ఈ ఫిబ్రవరిలో రిటైల్ ద్రవ్యోల్బణం ఏడు నెలల కనిష్ఠాన్ని తాకుతూ 3.6 శాతంగా నమోదైన సంగతి విదితమే. ఆహారోత్పత్తులు, శీతల పానీయాలు, కూరగాయల ధరలు తగ్గడమే ఇందుకు కారణమని కేంద్ర ప్రభుత్వం చెప్తున్నది.

### బ్యాంకులపైనే ఆధారం

ఆర్బీఐ రెపోరేటును తగ్గించినా.. దానికి అనుగుణంగా బ్యాంకులు తామిచ్చే రుణాలపై వడ్డీరేట్లను తగ్గించకపోతే రుణగ్రహీతలపై భారం అలాగే ఉంటుందని, మార్కెట్‌లో కొనుగోలు శక్తి పెరగదని నిపుణులు చెప్తున్నారు. ఆర్బీఐ కూడా ఇటీవలికాలంలో ఇదే ఆందోళనను వ్యక్తం చేస్తూ వడ్డీరేట్ల తగ్గింపు ప్రయోజనాన్ని కస్టమర్లకు ఇవ్వాలని తరచూ సూచిస్తున్నదీ చూస్తూనే ఉన్నాం. రుణాలపై వడ్డీరేట్లు తగ్గితే ఈఎంఐల భారం దిగుతుంది. ఇది రియల్టీ, ఆటో, కన్స్యూమర్ గూడ్స్ తదితర రంగాల్లో సేల్స్‌ను పెంచుతుంది. మొత్తానికి వచ్చే ఆర్బీఐ ద్రవ్యసమీక్షలపై అటు రుణగ్రహీతలు, ఇటు వ్యాపార-పారిశ్రామిక వర్గాలకు, మరోవైపు బ్యాంకులకు పెద్ద ఎత్తునే అంచనాలున్నాయని చెప్పవచ్చు.

### కోతలకు ట్రంప్ సెగ

దేశీంగా ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చినా ఆర్బీఐకి వడ్డీరేట్ల తగ్గింపునకు మరో అడ్డంకి ట్రంప్ రూపంలో వచ్చిపడుతున్నది. అంతర్జాతీయ వాణిజ్యంలో సుంకాల పోరుకు కాలుదువ్వుతున్న అగ్రరాజ్యాధినేత.. భారత్‌పైనా వచ్చే నెల నుంచి అధిక సుంకాలు పడుతాయని హెచ్చరిస్తున్నది తెలిసిందే. ఇదే జరిగితే అమెరికా నుంచి దిగుమతయ్యే వస్తూత్పత్తుల రేట్లు అమాంతం పెరగడం ఖాయమే.




# బీమా ప్రీమియంలపై జీఎస్టీ తగ్గింపు!

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

: బీమా ప్రీమియం చెల్లింపుదారులకు త్వరలో ఊరట లభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. బీమా ప్రీమి యం వసూళ్లపై విధిస్తున్న జీఎస్టీని తగ్గించే విషయంపై కేంద్ర ప్రభుత్వం తీవ్రస్థాయిలో కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ విషయంపై బీమా నియంత్రణ మండలి ఐఆర్‌డీఏఐ సూచనలు చేయాలని జీఎస్టీ కౌన్సిల్ ఆదేశించినట్లు తెలుస్తున్నది. ఈ నిర్ణయానికి అనుగుణంగా వచ్చే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలోనే రేట్ల తగ్గింపుపై నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి. మే, జూన్ నెలలో జీఎస్టీ కౌన్సిల్ సమావేశంకాబోతున్నది. ప్రస్తుతం హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియం వసూళ్లపై 18 శాతం జీఎస్టీని వసూలు చేస్తున్న విషయం తెలిసిందే. దీనిని తగ్గించాలనే ప్రతిపాదనపై గత కొన్నేండ్లుగా చర్చలు జరుగుతున్నప్పటికీ ఇంకా కొలిక్కిరాలేదు. ఈ సారి కొలిక్కిరానున్నట్లు, ఎంతమేర తగ్గించేదానిపై చర్చలు జరుగుతున్నాయని ప్రభుత్వవర్గాలు సూచనప్రాయంగా వెల్లడించాయి. ప్రీమి యం వసూళ్లపై జీఎస్టీని సున్నా లేదా 5 శాతం లేదా 12 శాతానికి తగ్గించే అవకాశాలున్నాయి. కానీ, ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను బీమా రంగ ప్రతినిధులు కలుసుకొని 12 శాతం విధించాలని సూచించారంట. పలువురు రాష్ట్ర మంత్రులు కూడా 5 శాతం విధించాలని ప్రతిపాదించారు. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన ఐఆర్‌డీఏఐ..బీమా రంగ ప్రతినిధులతో సంప్రదింపులు జరుపుతున్నది. త్వరలో జీఎస్టీ కౌన్సిల్‌కు ఒక నివేదికను సమర్పించనున్నది.



# హోళీ శుభాకాంక్షలు తెలిపిన టెక్ దిగ్గజాలు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

దేశ ప్రజలు మరీ ముఖ్యంగా యువత, చిన్నారులు హోలీని ఎంజాయ్ చేస్తున్న వేళ, ఈ పండగను పురస్కరించుకొని ప్రముఖ టెక్ సంస్థలు యాపిల్, గూగుల్ సీఈఓలు టిమ్‌కుక్, సుందర్ పిచాయ్ శుభాకాంక్షలు తెలియజేశారు. 'హోలీ పండగ చేసుకుంటున్నవారందరికీ శుభాకాంక్షలు' అని పోస్టు పెట్టిన కుక్.. ఐఫోన్‌లో తీసిన ఫొటోను షేర్ చేశారు. ఆనందోత్సాహాలతో పండగ చేసుకుంటున్న ఓ అమ్మాయి చిత్రమది. భారత్‌లో హోలీ సంబరాలను గూగుల్ పిక్సెల్ ఫోన్‌లో బంధించిన దృశ్యాలను సుందర్ పిచాయ్ షేర్ చేశారు. ఇక, టిమ్ కుక్ షేర్ చేసిన అమ్మాయి పేరు కుశాగ్రా తివారీ. టాలెంట్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ ఎగ్జిఫ్ మీడియా సీఈఓ ఆమె. వీరిద్దరూ పెట్టిన పోస్టులపై నెటిజన్లు స్పందిస్తున్నారు.

# చేపల వలకు చిక్కిన కొండచిలువ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

పండుగ పూట చేపలు పడదామని చెరువు వద్దకు వెళ్లారు. చెరువులో వల వేసి చేపల కోసం చూస్తున్నారు. ఇంతలో ఏదో బరువుగా తగలడంతో ఆశగా వలను పైకి గుంజారు. అందులో చేపలకు బదులు కొండ చిలువ ఉండటంతో చూసి ఆశ్చర్యానికి లోనయ్యారు. ఈ ఘటన వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని కొండాపురంలో చోటుచేసుకున్నది. హెూలీ పండుగ సందర్భంగా మత్స్యకారులు గ్రామంలోని ఊర చెరువులో చేపల కోసం వలలు వేశారు. ఈ క్రమంలో జాలర్ల వలలో కొండచిలువ పడింది. ఈ విషయం దావనంలా వ్యాపించడంతో కొండచిలువను చూసేందుకు గ్రామస్తులు పెద్ద ఎత్తున చెరువు వద్దకు చేరుకున్నారు.

# పోలీసుల కస్టడీలో ఉన్న నిందితుడి మృతి

## పోలీసుల చిత్రహింసలతోనే చనిపోయాడని బాధితుల ఆరోపణ

**నిజామాబాద్, అక్షిత ప్రతినిధి :**

నిజామాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసుల కస్టడీలో ఉన్న ఓ నిందితుడు మరణించడం కలకలం సృష్టించింది. విచారణ నిమిత్తం కస్టడీలోకి తీసుకున్న నిందితుడు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందినట్లుగా పోలీసులు వర్గాలు తెలిపాయి. అయితే పోలీసులు చిత్రహింసలు పెట్టడంతోనే మరణించాడని అతని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. హాస్పిటల్ ముందు ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాల జిల్లాకు చెందిన సంపత్ అనే యువకుడు శ్రీరామ ఇంటర్నేషనల్ మ్యాన్ పవర్ కన్సల్టెన్సీలో



మేనేజర్‌గా పనిచేస్తున్నారు. అతని ద్వారా గల్ఫ్ దేశాలకు వెళ్లి మోసపోయిన ఇద్దరు బాధితులు ఫిర్యాదు చేశారు. దీంతో నిజామాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు సంపత్‌తోపాటు మరో ఏజెంట్‌పై పది రోజుల క్రితం కేసు నమోదు చేశారు. వారిని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. అయితే బాధితుల డబ్బులు రికవరీ కోసం సైబర్ క్రైమ్ పోలీసులు విచారణ నిమిత్తం రెండు రోజుల క్రితం కోర్టు అనుమతితో కస్టడీకి తీసుకున్నారు. విచారణలో భాగంగా గురువారం మధ్యాహ్నం సంపత్‌ను తన స్వస్థలమైన జగిత్యాలకు తీసుకువెళ్లారు. గురువారం రాత్రి 9.45 నిమిషాలకు తిరిగి సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. కొద్ది సేపటికే తన చెయ్యి నొప్పిగా ఉందని నిందితుడు చెప్పడంతో చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అక్కడికి వెళ్లిన కొద్ది సమయానికి సంపత్ మరణించాడు. దీంతో పోలీసులు విషయాన్ని అతని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. శుక్రవారం ఉదయం నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకున్న మృతుని కుటుంబ సభ్యులు, బంధువులు హాస్పిటల్ ముందు ధర్నా నిర్వహించారు. పోలీసుల టార్చర్ వల్లే సంపత్ చనిపోయాడని అతని కుటుంబ సభ్యులు ఆరోపించారు. సంపత్ మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనేపథ్యంలో హాస్పిటల్ వద్ద పోలీసులు భారీగా మోహరించారు. ఈ ఘటనపై విచారణ నిర్వహించేందుకు మేజిస్ట్రేట్ నిజామాబాద్ జిల్లా ప్రభుత్వాసుపత్రికి రానున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

# జూబ్లీహిల్స్‌లో తరచూ రోడ్డు ప్రమాదాలు

## ఫుట్‌పాత్‌పైకి ఎక్కిన కారు.. డ్రైవర్‌కు గాయాలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మద్యంమత్తులో ఇటీవల జూబ్లీహిల్స్‌లో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. గడిచిన నెలరోజుల వ్యవధిలో పలువురు రోడ్డు ప్రమాదాలకు గురైన సందర్భాలు ఉన్నాయి. బడాబాబులు, వాళ్ల పిల్లలే అధికంగా రోడ్డు ప్రమాదాల బారీన పడుతున్నారు. అతిగా మద్యం తాగి కారు డ్రైవింగ్ చేయడం.. ఆ తర్వాత ప్రమాదాలు చేయడం ఇటీవల బాగా కామన్ అయిపోయింది. తాజాగా శుక్రవారం మరో కారు జూబ్లీహిల్స్‌లో బీభత్సం సృష్టించింది. జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్ వన్‌లో ఉన్న సినీహీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఇంటి ముందు ఉన్న ఫుట్ పాత్ పైకి కారు దూసుకెళ్లింది. అతివేగంతో, అజాగ్రత్తతో బాలకృష్ణ ఇంటి ముందున్న ఫెన్సింగ్‌ను కారు ఢీకొట్టింది. డ్రైవర్ నిద్రమత్తే ప్రమాదానికి కారణమని స్థానికులు చెబుతున్నారు. మాదాపూర్ వైపు నుంచి జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్ 45 మీదుగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వైపునకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. అతివేగంతో దూసుకొచ్చిన కారును చూసి స్థానికులు పరుగులు తీశారు. ప్రమాదంలో ఫెన్సింగ్‌తో పాటు..కారు ముందు భాగం బాగా దెబ్బతింది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు గాయాలైనట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. పోలీసులకు ఈ విషయం తెలియడంతో సంఘటన స్థలానికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# భారీగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు





**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో పగటి ఉష్ణోగ్రతలు భారీగా పెరిగాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటాయి. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఆదిలాబాద్‌లో గురువారం అత్యధికంగా 40.3 డిగ్రీలు, నిజామాబాద్‌లో 40.1 డిగ్రీల ఉష్ణోగ్రతల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ క్రమంలో శుక్రవారం ఆదిలాబాద్, కుమ్రంభీం, మంచిర్యాల, జగిత్యాల జిల్లాలకు వాతావరణ కేంద్రం ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలో రాగల మూడురోజుల్లో మూడురోజుల్లో ఉదయం పొగమంచే ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే, ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరుగుతాయని పేర్కొంది. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. శనివారం 42 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంటూ.. ఏడు ఏడు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల్లోనూ 39 డిగ్రీల వరకు గరిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డయ్యే అవకాశం ఉందని పేర్కొంది. సాధారణం కన్నా 3.3 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రవ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఈ క్రమంలో పలుచోట్ల రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రుతుపవనాల సీజన్ ముగియడంతో.. జనవరి చివరి వారం నుంచే ఎండలు భారీగా పెరిగాయి. భానుడి ఉదయం నుంచే ప్రతాపం చూపిస్తుండడంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. ఉదయం నుంచే భానుడు ప్రతాపం చూపుతుండడంతో జనం అల్లాడిపోతున్నారు. ఎండాకాలానికి ముందే ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతుండడంతో జనం భయాందోళనకు గురవుతున్నారు. ఏప్రిల్, మే మాసాల్లో ఎండలు ఏ స్థాయిలో ఉంటాయోనని పేర్కొంటున్నారు. ఓ వైపు ఎండలు పెరుగుతుండడంతో అందరూ జాగ్రత్తగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అత్యవసరమైతే తప్పా.. ఎండల్లో బయటకు వెళ్లకూడదని సూచిస్తున్నారు. బయటకు వెళ్లినా గొడుగులు వెంట తీసుకువెళ్లాలని.. వడదెబ్బ బారినపడకుండా జాగ్రత్త వహించాలని సూచిస్తున్నారు.

# పాఠశాలల పిల్లలను టార్గెట్ కిలేడీ

## మత్తు మందు ఇచ్చి మృగాళ్లకు అప్పజెప్పుతున్న వైనం

## పోలీసుల విచారణలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి...

**వరంగల్, అక్షిత ప్రతినిధి :**



వరంగల్‌లో ఓ కిలేడీ అమాయక ఆడపిల్లలే లక్ష్యంగా ఆమె చేసిన ఘోరాలు సినీ స్టోరీని తలపిస్తున్నాయి. మత్తుమందులకు అలవాటు పడి ముఠాగా ఏర్పడిన వారంతా చేసిన అకృత్యాలు పోలీసులనే అవాక్కయ్యేలా చేస్తున్నాయి. వారు చేసిన దారుణాలు తెలుసుకుంటే ఆడపిల్లలను పాఠశాలలకు పంపాలంటేనే భయం వేస్తుంది. హనుమకొండ జిల్లా దామెర మండలానికి చెందిన ఓ కిలాడీ లేడీ కొంతకాలంగా వరంగల్ మిల్స్ కాలనీలో నివాసం ఉంటోంది. డ్రగ్స్‌కు బానిసైన సదరు మహిళ తనతోపాటు డ్రగ్స్‌కు అలవాటు పడిన ఓ అమ్మాయి, నలుగురు యువకులతో కలిసి ముఠా ఏర్పడింది. ఈజీ మనీ కోసం అలవాటు పడిన వారంతా పాఠశాల బాలికలే లక్ష్యంగా దారుణాలకు పాల్పడ్డారు. వరంగల్‌లోని సంపన్నుల కాలనీలు, కార్పొరేట్ పాఠశాలల వద్ద రెక్కీ నిర్వహించే కిలేడీ స్కూళ్లకు వెళ్లే బాలికలతో పరిచయం పెంచుకునేది. అలా ఎంపిక చేసుకున్న బాలికలకు రోజూ మాటలు కలిపి తాను మంచిదాన్నని నమ్మించేది. బాగా పరిచయం ఏర్పడిన తర్వాత బయటకు వెళ్దామని చెప్పి కిడ్నాప్ చేసేది. అనంతరం బాలికలకు మత్తు పదార్థాలు ఇచ్చి అప్పటికే తన గ్యాంగ్‌కు టచ్లో ఉన్న మానవ మృగాలకు వారిని అప్పగించేది. వారంతా డ్రగ్స్ మత్తులో ఉన్న బాలికపై అత్యాచారం చేసి కామవాంఛలు తీర్చుకునే వారు. అనంతరం బాలికను తిరిగి ఆ మహిళకు అప్పగించేవారు. ఈ విధంగా బాలికలను వివిధ జిల్లాలకు సైతం కిలేడీ తిప్పేదని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలోనే రెండ్రోజుల క్రితం మిల్స్ కాలనీలో ఓ బాలిక కిడ్నాప్ అయ్యింది. చిన్నారి తల్లిదండ్రులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే రెండ్రోజుల తర్వాత బాలిక తనంతట తానే ఇంటికి వచ్చేసింది. ఈ విషయం పోలీసులకు తెలపగా బాలికను ఆరా తీశారు. నిన్ను ఎవరు తీసుకెళ్లారు, ఎక్కడికి తీసుకెళ్లారంటూ పలు ప్రశ్నలు సంధించారు. ఓ మహిళ తనకు కొన్ని రోజుల క్రితం పరిచయం అయ్యిందని, బయటకు వెళ్దామని చెప్పి తీసుకెళ్లిందని వెల్లడించింది. అనంతరం మత్తుమందు ఇచ్చిందని ఆ తర్వాత ఏం జరిగింతో తెలియదంటూ చెప్పుకొచ్చింది. ఈ మేరకు సదరు బాలికను ఆస్పత్రికి తీసుకెళ్లిన ఖాకీలు వైద్య పరీక్షలు చేయించారు. దీంతో డ్రగ్స్ పాజిటివ్‌గా తేలింది.ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు కిలేడీ గ్యాంగ్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. వీరి ఆకృత్యాలు తెలుసుకున్న బాలికల తల్లిదండ్రులు భయంతో వణికిపోతున్నారు. ఒంటరిగా పిల్లలను పాఠశాలలకు పంపించాలంటేనే బెంబేలెత్తుతున్నారు. ఒక్క వరంగల్ నగరమే కాకుండా తెలంగాణ వ్యాప్తంగా ఇలాంటి గ్యాంగ్?లు ఇంకేమైనా ఉన్నాయా? అనే ఆలోచనలో పడ్డారు. ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి గ్యాంగ్?లను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# 400 ఎకరాల భూమిని వేలంపాట వేస్తే ఖబడ్దార్ : ఆర్. కృష్ణయ్య

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

గచ్చిబౌలిలోని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో ఉన్న 400 ఎకరాల భూమిని వేలంపాట వేస్తే ఖబడ్దార్ అని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు, ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆల్ ఇండియా ఓబిసి స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు జి.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో వివిధ విద్యార్థుల సంఘాలతో శుక్రవారం కాచిగూడలోని అభినందన హెూటల్లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ.. ప్రజల ఆస్తులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో అమ్మరాదని, వేలంపాటలో పాల్గొని భూములు కొనుగోలు చేయరాదని, కొన్నవారు తిరిగి వారి దగ్గర నుండి స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. ప్రభుత్వ వేలం భూముల వేలం పాటలలో ఎవరు పాల్గొనరాదని విజ్ఞప్తి చేశారు. ఒకవేళ వేలంలో పాల్గొని భూములను కొనుగోలు చేస్తే, వారి దగ్గర నుండి విద్యార్థి సంఘాలతో కలిసి స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం వాగ్దానం చేసిన 2,324.05 ఎకరాలను హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి బదిలీ చేయాలని సూచించారు. రాష్ట్రంలో 295 గురుకుల హాస్టల్స్ ఉన్నాయని, వాటిలో ఒక్కటి కూడ సొంత భవనం లేదని, వెంటనే సొంత భవనాలను నిర్మించి ప్రభుత్వ నిజాయితీని చాటుకోవాలని డిమాండ్ చేశారు. భూముల విషయంపై రాష్ట్రపతి, ప్రధాన మంత్రికి త్వరలో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. భావితరాల కోసం ప్రభుత్వం కోరారు. ఈ కార్యక్రమంలో కోలా జనార్ధన్, మురళీకృష్ణ యాదవ్, శివ కుమార్ యాదవ్, డి.అభినీష్, నందగోపాల్, ఉదయ్ నేత, రాజు నేత, మణికంఠ, రవి యాదవ్, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# మూడు జిల్లాల విద్యార్థులకు గుడ్‌న్యూస్

## మరో ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ఏర్పాటుకు చర్యలు

**హనుమకొండ, అక్షిత ప్రతినిధి :**

హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తి మండల కేంద్రంలో ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ఏర్పాటు చేసేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. భవిష్యత్ అవసరాల దృష్ట్యా 100 ఎకరాల విశాలమైన స్థలంలో ఈ క్యాంపస్ నిర్మించాలని అధికారులు భావిస్తున్నారు. ఈ క్యాంపస్ ఏర్పాటయితే.. బాసరలో మాత్రమే ఉన్న ట్రిపుల్ ఐటీ విద్య ఇప్పుడు హనుమకొండలో కూడా అందుబాటులోకి రానుంది. ఈ కొత్త క్యాంపస్ ఏర్పాటుతో మరిన్ని సీట్లు అందుబాటులోకి రానున్నాయి. వరంగల్, కరీంనగర్, మెదక్ జిల్లాల విద్యార్థులకు అనువుగా ఉండేలా ఎల్కతుర్తిని ఎంపిక చేశారు. గురువారం (మార్చి 13న) హన్మకొండ జిల్లాకు వచ్చిన అధికారులు.. క్యాంపస్ ఏర్పాటుకు భూమిని పరిశీలించి, కలెక్టర్‌తో చర్చలు జరిపారు. రెండేళ్లలో క్యాంపస్ సిద్ధం కావచ్చని అధికారులు చెప్తున్నారు. హన్మకొండ జిల్లాలో కొత్త ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ఏర్పాటుతో చుట్టుపక్కల జిల్లాల విద్యార్థులకు ఉన్నత విద్య సులభతరం కానుంది. బాసరలో మాత్రమే ఉన్న ట్రిపుల్ ఐటీ ఇప్పుడు హనుమకొండలో కూడా అందుబాటులోకి రానుండటం విశేషం. ఎల్కతుర్తి మండల కేంద్రంలో దాదాపు 100 ఎకరాల విస్తీర్ణంలో ఈ క్యాంపస్ నిర్మాణం జరుగుతుంది. ఈ కొత్త క్యాంపస్ ఏర్పాటుతో ట్రిపుల్ ఐటీలో మరిన్ని సీట్లు అందుబాటులోకి వచ్చి, మరింత మంది విద్యార్థులకు ఉన్నత విద్య అందుబాటులోకి వస్తుంది.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA

# రాయలసీమ నేపథ్య కథలో అక్కినేని అఖిల్..



కెరీర్‌లో బ్లాక్‌బస్టర్ హిట్ కోసం ఎదురుచూస్తున్నారు యువ హీరో అక్కినేని అఖిల్. గత చిత్రం 'ఏజెంట్' ఆశించిన స్థాయిలో సక్సెస్‌కాకపోవడంతో తదుపరి సినిమాల విషయంలో ప్రత్యేక శ్రద్ధతీసుకుంటున్నారు. ప్రస్తుతం అఖిల్ స్వీయ నిర్మాణ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఓ చిత్రాన్ని చేస్తున్నారు. మురళీ కిషోర్ అబ్బూరి దర్శకుడు. ఇటీవలే ఈ సినిమాను అధికారికంగా ప్రకటించారు. నేటి నుంచి హైదరాబాద్‌లో రెగ్యులర్ షూటింగ్ మొదలుకానున్నట్లు తెలిసింది. రాయలసీమ నేపథ్యంలో పవర్‌ఫుల్ మాస్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నట్లు సమాచారం. అధికభాగం చిత్తూరు జిల్లాలో షూటింగ్ చేస్తారట. శ్రీలీలను కథానాయికగా తీసుకునే అవకాశముందని తెలిసింది. ఈ చిత్రానికి 'లెనిన్' అనే టైటిల్‌ను పెట్టబోతున్నారని వార్తలొస్తున్నాయి. దసరా బరిలో రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.





# రెట్రో కోసం సొంతంగా డబ్బింగ్ చెప్పిన పూజాహెగ్డే

సమకాలీన కథానాయికల్లో చాలా మంది తమ సొంత గొంతుతో డబ్బింగ్ చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. తెరపై పాత్ర సహజంగా కనిపించడంతో పాటు అభిమానులకు కూడా మరింత చేరువకావొచ్చనే ఉద్దేశ్యంతో ఓన్ డబ్బింగ్‌కే ప్రాధాన్యతనిస్తున్నారు. ఇప్పటికే రష్మిక మందన్న, కీర్తి సురేష్ వంటి అగ్రతారలు డబ్బింగ్ కోసం సొంత గళాన్ని అందిస్తున్నారు. ఇప్పుడు వీరి వరుసలో పూజాహెగ్డే చేరింది. ప్రస్తుతం ఈ భామ తమిళంలో సూర్య సరసన 'రెట్రో' చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. కార్తిక్ సుబ్బరాజ్ దర్శకుడు. మే నెలలో విడుదలకానుంది. ఈ సినిమా కోసం పూజాహెగ్డే తమిళంలో సొంతంగా డబ్బింగ్ చెప్పింది. కెరీర్ తొలిసారి తాను సొంతంగా డబ్బింగ్ చెప్పడం ఆనందంగా ఉందని, ఇక ముందు అన్ని భాషల్లో ఇదే పద్ధతి ఫాలో అవుతానని పూజాహెగ్డే పేర్కొంది. తెలుగు సినిమాల్లో కూడా ఆమె ఓన్ డబ్బింగ్ చెప్పేందుకు సముఖంగా ఉందని తెలిసింది.




# నాని జడ్జిమెంట్‌నే నమ్ముతాం.. కోర్ట్ మూవీ నిర్మాతలు

హీరో నాని స్వీయ నిర్మాణ సంస్థ వాల్‌పోస్టర్ సినిమా ప్రజెంట్ చేస్తున్న చిత్రం 'కోర్ట్-స్టేట్ వర్సెస్ ఏ నోబడీ'. ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రానికి రామ్ జగదీష్ దర్శకుడు. ప్రశాంతి తిపిర్నేని నిర్మాతగా, నాని సోదరి దీప్తి గంటా సహ నిర్మాతగా వ్యవహరించారు. నేడు ప్రేక్షకులముందుకురానుంది. ఈ సందర్భంగా గురువారం నిర్మాతలిద్దరూ పాత్రికేయులతో ముచ్చటించారు. దీప్తి గంటా మాట్లాడుతూ 'నాని, ప్రశాంతి ఈ స్క్రిప్ట్‌ను ఓకే చేశారు. ఆ తర్వాత నేను ఈ ప్రాజెక్ట్‌లో జాయిన్ అయ్యాను. ప్రతీ రోజు సెట్‌లో ఉండేదాన్ని. పోక్సో చట్టం నేపథ్యంలో దర్శకుడు ఎంతగానో పరిశోధించి అద్భుతమైన స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారు. ఈ కథలో ఎన్నో లేయర్స్ కనిపిస్తాయి. ప్రతి సన్నివేశం చాలా సహజంగా అనిపిస్తుంది.



# తండేల్ దర్శకుడితో రామ్ సినిమా..?

హీరో రామ్ ప్రస్తుతం మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో ఓ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. 'మిస్‌శెట్టి మిస్టర్ పొలిశెట్టి' ఫేమ్ మహేష్‌బాబు దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం రాజమండ్రిలో షూటింగ్ జరుగుతున్నది. ఇదిలావుండగా తాజాగా రామ్ మరో చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఫిల్మ్‌సర్కిల్స్‌లో వినిపిస్తున్నది. దీనిని చందు మొండేటి డైరెక్ట్ చేస్తారని సమాచారం. ఇటీవల 'తండేల్'తో బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టారు చందూ మొండేటి. ఆయన తదుపరి చిత్రాన్ని తమిళ హీరో సూర్యతో చేయాల్సి ఉంది. కథా చర్చలు కూడా పూర్తయ్యాయి.



# 36ఏండ్ల బ్రహ్మచారి కథ

సప్తగిరి హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'పెళ్లికాని ప్రసాద్'. అభిలాష్ రెడ్డి దర్శకుడు. ఈ నెల 21న విడుదలకానుంది. దిల్‌రాజు ప్రొడక్షన్ హౌజ్ శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నది. గురువారం థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. 36ఏళ్లు దాటిన ప్రసాద్ పెళ్లి గురించి టెన్షన్ పడుతుంటాడు. ఏజ్‌బార్ అయినప్పటికీ పెళ్లికి ఇబ్బంది కాదని తండ్రి అతనికి ధైర్యాన్నిస్తుంటాడు. మరింత ఆలస్యం జరిగితే ఇక పెళ్లికి అవకాశం ఉండదేమోనని ప్రసాద్ భయం. మరోవైపు తమ కుటుంబాన్ని మొత్తం పోషించే వరుడి కోసం అన్వేషిస్తుంటుంది హీరోయిన్ ఫ్యామిలీ. ఈ నేపథ్యంలో హిలేరియస్ ఎంటర్‌టైనర్ ఇదని చిత్రబృందం చెప్పింది. పెళ్లికాని ప్రసాద్ పాత్రలో సప్తగిరి తనదైన హాస్యంతో ఆకట్టుకున్నాడు. ప్రియాంకశర్మ, మురళీధర్ గౌడ్, లక్ష్మణ్ తదితరులు నటించిన ఈ చిత్రానికి సంగీతం: శేఖర్‌చంద్ర, నిర్మాణ సంస్థ: థామ మీడియా, విజన్ గ్రూప్, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: అభిలాష్ రెడ్డి గోపిడి.

# కుంచనపల్లి జాతీయ రహదారిపై ప్రమాదం

### ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు దుర్మరణం

**భీమవరం, అక్షిత ప్రతినిధి :**

పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం కుంచనపల్లి వద్ద జాతీయ రహదారిపై శుక్రకవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. కుంచనపల్లి వద్ద జాతీయ రహదారి పనులు చేస్తున్న వాహనాన్ని ఏలూరు వైపు నుంచి తణుకు వైపు వెళుతున్న శాంట్రో కారు ఢీకొన్నది. ఈ ప్రమాదంలో కారులో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. మృతి చెందిన వారు భోగెళ్ళ వెంకట సత్య సురేన్, భార్య నవ్య అక్కడికక్కడే మృతి చెందగా, వారి కుమార్తై నాలుగేళ్ళ చిన్నారి వాసవి కృష్ణ తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ ప్రమాదంలో గాయపడిన ఉప్పులూరి శ్రీరమ్య పరిస్థితి విషమంగా ఉండటంతో రాజమండ్రి ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. హైదరాబాద్ నుండి మండపేటలోని ఏడిదకు వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని.. దర్యాప్తు ప్రారంభించారు.

# టమోటా ప్రాసెసింగ్ యూనిట్‌కు భూమిపూజ

**కర్నూలు, అక్షిత ప్రతినిధి :**

పత్తికొండ మండలం, దూదేకొండ రెవెన్యూ గ్రామం, కోతిరాళ్ళ గ్రామ పంచాయతీ మజారా కన్నికదిన్నె గ్రామం వద్ద రూ.11 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ టమోటా ప్రాసెసింగ్ యూనిట్ కు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి, టీజీ భరత్, పత్తికొండ ఎమ్మెల్యే కె.ఈ శ్యామ్ కుమార్, ఎంపీ బస్తి పాటి నాగరాజు శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, ఏపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సీఈఓ డా.గెడ్డం శేఖర్ బాబు, పీడీ ఉమాదేవి, ఆర్డీవో భరత్ నాయక్, ఎమ్మార్వో రమేష్ వాల్మీకి కార్పొరేషన్ డైరక్టర్ బొజ్జమ్మ, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు తిక్క రెడ్డి, బత్తిన వెంకట్రాముడు, సాంబశివరెడ్డి తుగ్గలి నాగేంద్ర తదితరుల పాల్గొన్నారు.

# జనసేన ఆవిర్భావ దినోత్సవం

### శుభాకాంక్షలు తెలిపిన బాబు, లోకేశ్

**అమరావతి, అక్షిత ప్రతినిధి :**

జన'సేవా' నిబద్ధత, విలువలతో కూడిన రాజకీయాలకు ప్రతీకగా కొనసాగుతోన్న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెదేపా అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అధినేత పవన్ కల్యాణ్, పార్టీ ముఖ్య నాయకులకు, జనసైనికులకు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పవన్‌తో కలిసి ఉన్న ఫొటోను చంద్రబాబు షేర్ చేశారు. 'జనసేన 12వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పవన్ కల్యాణ్ అన్నకు అభినందనలు. జనసేన నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. ఏపీ ఆర్థిక, సామాజిక వృద్ధికి జనసేన నిబద్ధత ప్రశంసనీయం. రాష్ట్ర పురోగతి, శ్రేయస్సులో జనసేనపాత్ర అందరికీ ఉజ్వల భవిష్యత్తును ప్రేరేపిస్తుంది' అని ఐటీ, విద్య, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ట్వీట్ చేశారు. కాకినాడ జిల్లా పిఠాపురం మండలంలోని చిత్రాడలో ఏర్పాటు చేసిన జనసేన ఆవిర్భావ సభకు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ, విదేశాల నుంచి జనసైనికులు తరలి వచ్చారు. దీంతో పిఠాపురం పరిసర ప్రాంతాలు జనసంద్రంగా మారాయి.


# బిఆర్ఎస్‌కు అధికార మత్తు వీడలేదు

### అందుకే స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు

### మండిపడ్డ పెద్దపల్లి ఎమ్మెల్యే వివేక్

**పెద్దపల్లి, అక్షిత ప్రతినిధి :**

ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయినప్పటి కీ కూడా ఆపార్టీ లీడర్లకు ఇంకా అహంకారం తగ్గలేదని చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వా మి అన్నారు. వారి తీరు చూస్తుంటే ఇంకా అధి కారంలోనే ఉన్నామనే భ్రమలోనే ఉండి ఇష్టా రాజ్యాంగ మాట్లాడుతున్నారని విమర్శించారు. స్పీకర్ పదవిలో ఉన్నవారిని గౌరవించడం మన అందరి బాధ్యతని గుర్తుచేశారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం గోపాల్ రావు పేట్ లోని శ్రీ మల్లికార్జున స్వామి, దొంగతుర్తిలో వెంకటేశ్వర స్వామి వార్లను ధర్మపురి ఎమ్మెల్యే. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి దర్శించుకున్నారు. అనంతరం వివేక్ మాట్లాడుతూ 'స్పీకర్ పదవిలో ఉన్న వారిని అగౌర వపరిస్తే సస్పెండ్ చేసుడు న్యాయమే. రాష్ట్రరా జకీయాలను నాశనం చేసింది గత బీఆర్ఎస్ ప్రభుత్వం. అందుకే ప్రజలు ఓడించారు. నిన్నఅసెంబ్లీలో దళితుడైన స్పీకర్ పై మాట్లాడిన తీరు దళితలపై మీ వ్యతిరేకత కనిపించింది. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు పూర్తి స్వేచ్ఛ ఉంది' అని తెలిపారు. 'గోపాల్ రావు పేట గ్రామంతోమా కుటుంబానికి మంచి అనుబంధం ఉంది. మీరు చూపే ప్రేమ మరువలేనిది. నేను ఎంపీగా ఉన్న రోజుల్లో ఇక్కడ బ్రిడ్జి మంజూరు చేయించా. గ్రామస్తుల కోరిక మేరకు విశాఖ ట్రస్ట్ నుంచి పాఠశాలల విద్యార్థులకు బెంచీలు అందించాం' అని వివేక్ తెలిపారు. అనంతరం ఇటీవల వివాహం జరిగిన పెద్దపల్లి పట్టణానికి చెందిన భూషణ్వేనా రమేష్ గౌడ్ కూతురు, అల్లుడిని ఆశీర్వదించారు. అలాగే పెద్దపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎలువక రాజయ్య ఏర్పాటు చేసిన లంచ్ కు హాజరయ్యారు.



# కొలిక్కిరాని తెలంగాణ బిజెపి అధ్యక్ష పదవి

### బిసి నేతలల్లో ఒకరిని ఎంపిక చేసేందుకు కసరత్తు

### జాబితాలో ముందుకు చేరిన ధర్మపురి అర్వింద్ పేరు ?

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**



తెలంగాణలో కమల దళపతి ఎంపిక మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. రాష్ట్ర పగ్గాలు ఎవరికి అప్పగించాలనే అంశంపై జాతీయ నాయకత్వం తర్జనభర్జన పడుతోంది. తెలంగాణలో బీసీ వాదం బలంగా వినిపిస్తోన్న నేపథ్యంలో అధ్యక్షుడి ఎంపిక సవాల్‌గా మారింది. అయితే బిసినే చేస్తారన్న వాదనా ఉంది. లేకుంటే ఎస్సీని కుర్చీలో కూర్చోబెడతారన్న వాదనా ఉంది. ఈ క్రమంలో ధర్మపురి అర్వింద్ పేరు తాజాగా చర్చల్లో ముందుకు వచ్చినట్లు సమాచారం. ఆయన అయితే బండి సంజయ్ లాగా దూకుడుగా వ్యవహరిస్తారని అంటున్నారు. ఏప్రిల్‌లో జాతీయ అధ్యక్షుడి ప్రకటన ఉంటుందని భావిస్తున్నారు. అప్పటిలోగా దేశంలోని సగానికిపైగా రాష్ట్రాలకు పార్టీ అధ్యక్షులను ఎన్నుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో తెలంగాణ అధ్యక్షుడి ఎన్నిక మార్చి నెలాఖరులోపు ఉంటుందని పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు.ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి కేంద్రంలో కీలకమైన బొగ్గు, గనుల శాఖ మంత్రిగా ఉన్నారు. దీంతో పార్టీ రాష్ట్ర నాయకత్వ బాధ్యతలను మరొకరికి అప్పగించాలని భాజపా నాయకత్వం గతంలోనే నిర్ణయించింది. భాజపా రాష్ట్ర అధ్యక్ష పదవికి ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ, ధర్మపురి అర్వింద్, రఘునందన్‌రావులతోపాటు మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్‌రావు, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొంగిడి మనోహర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు తదితరుల పేర్లు సైతం వినిపిస్తున్నాయి. మురళీధర్‌రావు పేరు కూడా తెరపైకి రావచ్చని కొందరు నేతలు చెబుతున్నారు. భాజపా రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల అధికారిగా కేంద్ర మంత్రి శోభా కరంద్లాజేను పార్టీ జాతీయ నాయకత్వం ఇప్పటికే నియమించింది. తెలంగాణ భాజపా పగ్గాలను పార్టీలో ముందు నుంచి ఉన్నవారికే ఇస్తారా? ఇతర పార్టీల నుంచి వచ్చి ముఖ్యనేతలుగా ఉన్న వారికి అవకాశం ఉంటుందా? అన్నది తేలాల్సి ఉంది. ఇటీవల రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలను భాజపా కైవసం చేసుకోవడం ఆ పార్టీ శ్రేణుల్లో జోష్ పెంచింది.

# సంక్షేమ పథకాల్లో ఎక్కడా వివక్ష లేదు

### పార్టీలకు అతీతంగా అందరికీ వర్తింపు

### వైకాపా నాయకులతో చెట్టాపట్టాలేయవద్దు

### నామినేటెడ్ పదవులను త్వరలోనే భర్తీ చేస్తాం

### గ్రామాల్లో అభివృద్ధి పనులపై సమీక్షించాలి

### పిఎం సూర్యఘర్‌పై విస్తృత ప్రచారం చేయాలి

### పార్టీ శ్రేణులకు చంద్రబాబు దిశానిర్దేశం

**అమరావతి, అక్షిత ప్రతినిధి :**





ఏ స్థాయిలో కూడా వైసీపీ నేతలతో సంబంధాలు పెట్టుకోకూడదని స్పష్టం పార్టీ నేతలకు చంద్రబాబ నాయుడు మరోమారు స్పష్టం చేశారు. నేను ఈ విషయాన్ని చెప్తే వైసీపీకి ఓటు వేసిన వారికి పథకాలు ఇవ్వొద్దని చెప్పినట్లు ఆ పార్టీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్న ఆయన.. సంక్షేమ కార్యక్రమాల అమల్లో వివక్ష ఉండదు.. పార్టీలకు అతీతంగా పథకాలు అందజేస్తున్నాం.. సంక్షేమ పథకాలు వేరు, రాజకీయ పరమైన సంబంధాలు వేరన్నారు. వైసీపీ వారిని దరిచేరనివ్వొద్దని సూచించారు.. మరోవైపు, నామినేటెడ్ పదవుల భర్తీకి కసరత్తు చేస్తున్నాం. పేర్లను సిఫారసు చేయకుండా కొంతమంది నేతలు ఆలస్యం చేస్తున్నారని.. వీలైనంత త్వరగా పార్టీ కోసం కష్టపడిన వారి వివరాలను నామినేటెడ్ పదువుల కోసం అందించాలి. సరైన వ్యక్తులను సరైన పదవుల్లో నియమిస్తాం.. రాష్ట్రం వ్యాప్తంగా 21 ప్రధాన దేవాలయాలకు ఛైర్మన్‌లను నియమిస్తాం అని అన్నారు.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు, నేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.. ఈ సందర్భంగా కీలక ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం.. పాలనలో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయన్న ఆయన.. జిల్లాల్లో ఇంఛార్జ్ మంత్రులు తప్పనిసరిగా పర్యటించాలని స్పష్టం చేశారు.. అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాలపై అధికారులతో సమీక్షలు నిర్వహించాలి. జిల్లాలకు వెళ్లే సమయంలో ఆయా జిల్లా కో-ఆర్డినేటర్‌లు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు మంత్రులు సమాచారం అందించాలి. గ్రూపు రాజకీయాలకు ఎక్కడా తావు ఇవ్వకూడదు. జిల్లా ఇంఛార్జ్ మంత్రులు వారి జిల్లాల్లో ఫోకస్ పెట్టాలి. పర్యటనల సంఖ్య పెరగాలి. కార్యకర్తలు, నాయకులతో మమేకమవ్వడంతోపాటు జిల్లా పార్టీ కార్యాలయానికి తప్పకుండా వెళ్లాలని ఆదేశించారు.నామినేటెడ్ పదువుల కోసం 60 వేల దరఖాస్తులు వచ్చాయి.. అన్నింటినీ నిశితంగా పరిశీలిస్తున్నాం. పదువులు తీసుకున్నట్లు కాదు? ఎన్నికల్లో ప్రభావం చూపించాలని సూచించారు. మొదటిసారే పదవులు రాలేదని అనుకోవద్దు? రెండేళ్ల పదవీకాలం ముగిసిన తర్వాత మిగిలినవారికి అవకాశాలు కల్పిస్తామన్న ఆయన.. ఇప్పటికే పదవులు తీసుకున్న వారి ప్రతిభను పర్యవేక్షిస్తున్నాం అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంత జాగ్రత్తగా ఉన్నామో ఇప్పుడూ అంతే హుందాగా వ్యవహరించాలి. ప్రజలకు ఆమోదయోగ్యమైన పరిపాలన మనం అందించాలి. సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించడం మన విధానం. పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రతి గ్రామంలో అమలు చేసేందుకు ఎమ్మెల్యేలు, నేతలు చొరవ తీసుకోవాలి. 2 కిలోవాట్‌ల రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకునే బీసీలకు రూ.20 వేల సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం తరపున అదనంగా అందిస్తాం. కేంద్రం ఇచ్చే రాయితీతో కలిపి బీసీలకు రూ.80 వేల మేర రాయితీ వస్తుంది. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఏర్పాటు చేస్తాం. ఒక్కో నియోజకవర్గంలో కనీసం 10 వేల రూఫ్‌టాప్‌ల ఏర్పాటే లక్ష్యం పెట్టుకోవాలన్నారు.. ప్రతి ఎమ్మెల్యే అసెంబ్లీలో, ఎంపీలు పార్లమెంట్‌లో మీ నియోజకవర్గ సమస్యలను లేవనెత్తి సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి. మూడు పార్టీల నేతలను, కార్యకర్తలను కలుపుకుని ప్రజాప్రతినిధులు ముందుకెళ్లాలని సూచించారు. పాలనలో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయని తెలిపారు. జిల్లాల్లో ఇన్‌చార్జ్ మంత్రులు తప్పనిసరిగా పర్యటించాలని ఆదేశించారు. అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాలపై అధికారులతో సమీక్షలు నిర్వహించాలని సీఎం చంద్రబాబు సూచించారు. జిల్లాలకు వెళ్లే సమయంలో ఆయా జిల్లా కో-ఆర్డినేటర్‌లు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు మంత్రులు సమాచారం అందజేయాలని సీఎం చంద్రబాబు అన్నారు. గ్రూపు రాజకీయాలకు ఎక్కడా తావు ఇవ్వకూడదని ఆదేశించారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రులు వారి జిల్లాల్లో ఫోకస్ పెట్టాలని.. పర్యటనల సంఖ్య ఇంకా పెరగాలని సూచించారు. కార్యకర్తలు, నాయకులతో మమేకమవ్వడంతోపాటు జిల్లా పార్టీ కార్యాలయానికి తప్పకుండా వెళ్లాలని సూచించారు.


# మా బంగారం తుప్పు పడుతోంది

### మాది మాకిచ్చేయండని గాలి పిటిషన్

### తిరస్కరించిన తెలంగాణ హైకోర్టు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఓఎంసీ కేసులో భాగంగా తమ ఇంటి నుంచి స్వాధీనం చేసుకున్న 53 కిలోల బంగారు నగలు తుప్పుపట్టిపోతాయంటూ గనుల వ్యాపారి గాలి జనార్దన్‌రెడ్డి ఆందోళన వ్యక్తంచేశారు. ఆ నగలతో పాటు తమ వద్ద సీజ్ చేసిన నగదు, రూ.5 కోట్ల విలువైన బాండ్లను విడుదల చేయాలంటూ గాలి జనార్దన్‌రెడ్డి, ఆయన కుమార్తె జి.బ్రాహ్మణి, కుమారుడు జి.కిరీటిరెడ్డి పిటిషన్లు దాఖలు చేయగా, తెలంగాణ హైకోర్టు వాటిని కొట్టేసింది. బంగారు నగలు తుప్పుపట్టిపోతాయని, విలువ తగ్గుతుందన్న గాలి అభ్యర్థనను తిరస్కరించింది. ఓఎంసీ కేసు విచారణ పూర్తయ్యాకే వాటిపై హక్కులు తేల్చుకోవాలని స్పష్టం చేసింది. అక్రమ మైనింగ్ ద్వారా రూ.884.13 కోట్ల ప్రజాధనం కొల్లగొట్టారని సీబీఐ కేసు నమోదుచేసి, నేరపూరిత సొమ్ముతో కొన్న నగలపై ఈడీ కూడా హక్కులు కోరుతోందని, అందువల్ల ఈ దశలో సీజ్ చేసిన వాటిని అప్పగించాలని ఉత్తర్వులు ఇవ్వలేమంది. ఓఎంసీ కేసు విచారణ పూర్తయ్యాకే నగలను, సొమ్మును తీసుకోవడానికి దరఖాస్తు చేసుకోవచ్చంది.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
## తెలంగాణ దిక్సూచి
శనివారం, 15 మార్చి 2025 పేజీలు : 8

### మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



వార్త 8లో

## హోలీ సంబురాలలో ఎమ్మెల్యే
# బిఎల్ఆర్, సబ్ కలెక్టర్ అమిత్

### శుభాకాంక్షలు తెలిపిన పలువురు



వార్త 2లో



### మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో హోలీ వేడుకలు...

వార్త 8లో



### కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం

వార్త 8లో

### రైస్ మిల్లర్స్ అసోసియేషన్' ఔదార్యం



వార్త 2లో

## జగదీష్ రెడ్డి సస్పెన్షన్‌ను
# నిరసిస్తూ ర్యాలీ

### ప్రజాపాలన కాదు-నియంత పాలన



వార్త 2లో



### జగదీశ్వర్ రెడ్డి పై సస్పెన్షన్ వేటు ఎత్తివేయాలి

వార్త 8లో

# జగదీష్ రెడ్డి సస్పెన్షన్‌ను నిరసిస్తూ ర్యాలీ





## ప్రజాపాలన కాదు- నియంత పాలన

**మిర్యాలగూడ, మార్చి 14 అక్షిత ప్రతినిధి :**

సూర్యాపేట ఎమ్మెల్యే జి. జగదీష్ రెడ్డిని ప్రస్తుతఅసెంబ్లీ సమావేశాలు జరిగే వరకు సస్పెండ్ చేయడాన్ని ఖండిస్తూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు సూచన మేరకు మిర్యాలగూడ పట్టణం రెడ్డి కాలనీ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుండి నియోజకవర్గ పార్టీ శ్రేణులు ర్యాలీగా సాగర్ రోడ్డు అంబేద్కర్ విగ్రహం వద్దకు ర్యాలీగా వచ్చి శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కమిషన్లు, ఢిల్లీకి పంపే మూటలపై సభలో చర్చకు రావద్దనే బిఆర్ఎస్ సభ్యులపై ఇలాంటి దుచ్చర్య అని రేవంత్ రెడ్డి ఆదేశాలతోనే జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేశారన్నారు. ప్రజా కోర్టులో కాంగ్రెస్ కు శిక్ష తప్పదని మా పార్టీ సభ్యులా గొంతు నొక్కి ఏదో సాధించామన్న భ్రమలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారని 420 హామీలపై నిలదీస్తుంటే ప్రభుత్వం తట్టుకోకే ఇలాంటి చర్యలు చేస్తుందని ఒక్క గొంతు నొక్కినంత మాత్రాన పోరాటం ఆగదని ప్రభుత్వ వైఫల్యాలపై సభలో, బయట నిలదీస్తూనే ఉంటారని , అసెంబ్లీ నుండి జగదీష్ రెడ్డి సస్పెన్షన్ కు నిరసనగా అంబేద్కర్ విగ్రహం దగ్గర భారీ ఎత్తున నిరసన తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, రైతు బంధు జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎండి.మోహిస్సిన్ అలీ, ధనావత్ చిట్టిబాబు నాయక్, యడవెల్లి శ్రీనివాస రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి, పాలుట్ల బాబయ్య, ధనావత్ బాలాజీనాయక్, చిర్ర మల్లయ్య యాదవ్, ఎండి. మగ్ధూమ్ పాషా, సాధినేని శ్రీనివాస రావు, ఎండి. షోయబ్, తిరుమలగిరి వజ్రం, ఎండి.మాజీద్, అంగోతు హాతీరాం నాయక్, కట్టా మల్లేష్ గౌడ్, పిసికే ప్రసాద్, జేరిపోతుల రాములు గౌడ్, మజ్జిగపు సుధాకర్ రెడ్డి, సందేశీ అంజన్ రాజు, యర్రమళ్ళ దినేష్, గుండెబోయిన చందు యాదవ్, కొత్త మరెడ్డి, పేరాల కృపాకర్ రావు, నంద్యాల శ్రీరామ్ రెడ్డి, అడ్వకేట్ ధీరావత్ రవినాయక్, దుర్గా ప్రసాద్, కోల రామస్వామి, మన్నెం శ్రీనివాసరెడ్డి, బొడ్డు నంద కిషోర్, అలగుబెల్లి గోవిందరెడ్డి, కర్ర ఇంద్రారెడ్డి, సాయన్న, తలకొప్పుల సైదులు, గౌరు శ్రీనివాస్, కొర్రపిడత లింగరాజు, జెట్టి లింగయ్య, చలికంటి యాదగిరి, శిరసనగండ్ల ఈశ్వరచారి, సచిన్ నాయక్, కోటి రెడ్డి, దుండిగాల శ్రీనివాస్, జక్క నాగేశ్వరరావు, పండిర్ల ఆంజనేయులు, రాయినిపాలెం శ్రీను, శేఖర్ రెడ్డి, కాకునూరి సైదులు, దైద జాన్సన్, రాజు, గంధం సైదులు, నాగభూషణం, రామవత్ వినోద్ నాయక్, మాధార్, వెంకులు, పేరుమాళ్ళ ధనమ్మ, ఉమా, నాగరాజు, దస్రు, దొండ రామరాజు, శంకర్ నాయక్, రవి, వీరయ్య, కొండారపు బ్రదర్స్, చంటి, నాగయ్య, సూర్యానాయక్, మాతంగి రవి, లింగంపల్లి చీర0జీవి, చదుర్ల శ్రీనివాస్, ఇమ్రాన్, సత్యనారాయణచారి, అనంతరెడ్డి, డొనేటి సైదులు, షేక్ మస్తాన్, రాబర్ట్, హరిబాబు, లచ్చునాయక్, చింటూ, నాగేందర్, నేరెళ్ళ శివ, నాంపల్లి యేసు, రాము, కొత్తపేట యల్లయ్య, యాదగిరి, పట్టాభి, వాజీద్, షేక్ ఫయాజ్, చిర్ర మల్లయ్య యాదవ్, పల్లా బిక్షం, బుర్రి శ్రీనివాసరెడ్డి, మాలోతు రవి, నాగవేల్లి యాదగిరి, కంచర్ల దయాకర్ రెడ్డి, కనకయ్య, శ్రీను, సంపత్ ఉన్నారు.

# హోలీ సంబురాలలో ఎమ్మెల్యే బిఎల్ఆర్, సబ్ కలెక్టర్ అమిత్

## శుభాకాంక్షలు తెలిపిన పలువురు

**మిర్యాలగూడ మార్చి 14 అక్షిత ప్రతినిధి :**

హోలీ వేడుకలలో భాగంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గిరిజన నాయకులు, గిరిజన సంఘాలు, నియోజకవర్గ ప్రజలతో హోలీ వేడుకల్లో శుక్రవారం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ పాల్గొన్నారు. వారికి శుభాకాంక్షలు తెలిపారు. హోలీ రంగులు పూసుకొని గిరిజనులతో కలిసి సంప్రదాయ నృత్యం చేస్తూ సంబురాలు చేశారు. కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలు, గిరిజన ఉద్యోగ, ఉపాధ్యాయులు, మహిళలు హోళి పండగను మిర్యాలగూడలో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. అనంతరం బంజారా ఉద్యోగుల, ఉపాద్యాయులు, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ ను కలిసి హోళి ఆడిపాడారు. కార్యక్రమంలో బంజారా సంఘం నాయకులు స్కైలాబ్ నాయక్, ఉద్యోగ సంఘం కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్,రవినాయక్, రవితేజ నాయక్, నాగునాయక్, బాలాజీ, లక్ష్మణ్, కృష్ణకాంత్, మక్లా, సైదులు, మత్రు, భీమ్లా, వెంకన్న, శ్రీనివాస్, రాజు, హరి, కొట్యానాయక్, సీతారాం, రాము, శ్రీహరి పాల్గొన్నారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ ను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి తో కలిసి హోలీ సంబరాలలో ప్రెస్ రిపోర్టర్ మంద సైదులు శుభాకాంక్షలు తెలిపారు.



# రైస్ మిల్లర్స్ అసోసియేషన్' ఔదార్యం

## రంజాన్ కిట్ల పంపిణీ అభినందనీయం

**హమీద్ షేక్**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఔదార్యం ప్రశంసనీయమని నల్లగొండ జిల్లా ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ పేర్కొన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా పలు ముస్లిం కుటుంబాలకు హమీద్ షేక్ చేతుల మీదుగా రైస్ మిల్లర్లు రంజాన్ కిట్లు పంపిణీ చేశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో హమీద్ షేక్ మాట్లాడారు. మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు మానవత్వానికి, దాతృత్వానికి ప్రతీకగా నిలుస్తున్నారని కొనియాడారు. సర్వమత సమానత్వాన్నీ, సౌభ్రాతృత్వాన్ని ప్రదర్శిస్తూ ప్రతి ఏడాది పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం కుటుంబాలకు తమ వంతుగా సాయమందిస్తున్నారని అన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో పలు కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేసి ఆదుకున్నారని అన్నారు. విపత్కర పరిస్థితుల్లో సహృద్భావంతో, సేవానిరతితో అనేక మంది యువతలో ఆర్యవైశ్యులు స్ఫూర్తి నింపారని అన్నారు. తాజాగా, పలు ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లను పంపిణీ చేశారని చెప్పారు. మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ పాలకమండలి తరఫున హమీద్ షేక్ ముస్లిం సోదరసోదరీమణులకు పవిత్ర రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపారు. భక్తి శ్రద్ధలతో ప్రతీ ఒక్కరూ నెలరోజుల పాటు రంజాన్ ఉపవాస దీక్షలను చేపట్టాలని, ప్రపంచ శాంతి కోసం అల్లాను ప్రార్ధించాలని కోరారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలకు శక్తివంచన లేకుండా సాయం అందించేందుకు దాతలు, స్వచ్చంద సంస్థలు, ఎన్నారైలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. యువత సమాజ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని హమీద్ షేక్ పిలుపునిచ్చారు. రంజాన్ కిట్ల పంపిణీ అనంతరం రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కర్నాటి రమేష్, మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి. శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ సంతోష్ రెడ్డి, సెక్రటరీ బాబీ, రంగా లింగయ్య, కోశాధికారి చిల్లంచర్ల శ్రీనివాస్ లకు హార్ధిక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జానీపాషా, షబ్బీర్, సాజిద్, ఫిరోజ్, జున్ను, తదితరులు పాల్గొన్నారు.



# మాజీ కౌన్సిలర్ ఎంఎం ఖాన్ అంత్యక్రియలు







## సంతాపం తెలిపిన ఎమ్మెల్యే బిఎల్ఆర్, మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి, తిప్పన

**మిర్యాలగూడ, మార్చి 14 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మునిసిపల్ మాజీ కౌన్సిలర్, ఆవాజ్ రాష్ట్ర నాయకులు ఎంఎం.ఖాన్ అంత్యక్రియలు శుక్రవారం నిర్వహించారు. బుధవారం మరణించిన ఆయన మృతదేహాన్ని గురువారం మిర్యాలగూడకు తీసుకువచ్చారు. ఆయన రెండో కుమారుడు అమెరికా నుండి వచ్చిన వెంటనే స్థానిక మస్జీద్ ఆరాఫత్ లో నమాజ్ అనంతరం బంగారుగడ్డ ఖాభారస్తాన్ లో ఖననం చేశారు. అంత్యక్రియలలో జనం భారీగా వచ్చారు. తోలుత ఖాన్ మృతదేహన్ని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ ఆర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డిలు మృతదేహనికి నివాలులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సీపీఎం రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి సుధాకర్రెడ్డి, డబ్బికార్ మల్లేష్, సీపీఎం పట్టణ ఒన్ టౌన్ కార్యదర్శి మల్లు గౌతంరెడ్డి మృతదేహన్ని సందర్శించి నివాళులర్పించారు, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు డి.చిట్టి బాబు, టీడీపీ నాయకులు బంటు వెంకటేశ్వర్లు,నసీరుద్దీన్ బాబా, సిపిఎం అవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ హాషం, ఎండి అయూబ్, ఐద్వా నాయకులు గాదె పద్మ, వెంకట్ రెడ్డి, ఆర్. మంగారెడ్డి, ప్రసాద్, ఉన్నాం వెంకటేశ్వర్లు, జర్నలిస్టులు ఖాజా హామీదుద్దీన్, ఖాజా నాజీముద్దీన్, ఎండి.అస్లాం, మాజీ కౌన్సిలర్లు క్రికెటర్ జాని, ఇలియాస్, మాజీ వైస్ చైర్మన్ మగ్దుంలున్నారు.

# కేరింతల నడుమ హెూలీ



## ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మాజీ చైర్మన్లు భార్గవ్, నాగలక్ష్మి

**మిర్యాలగూడ, మార్చి 14 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణానికి చెందిన నూతన ఎమ్మెల్సీ కె. శంకర్ నాయక్ దంపతులు, మాజీ మునిసిపల్ చైర్మన్లు తిరుణగరు భార్గవ్, నాగలక్ష్మి వివిధ సంస్థలు హెూలీ సంబరాల్లో పాల్గొన్నారు. వాసవీ క్లబ్, యోగ క్లబ్ ల ఆధ్వర్యంలో రంగుల పండుగ చేసుకున్నారు. శుభాకాంక్షలు తెలుపుకున్నారు రంగులు చల్లుకున్నారు. యువకులు,




విద్యార్థులు బండ్లపై కేరింతలు కొడుతూ తిరిగారు. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు నిర్వహించారు.



# డిండి లో ఘనంగా హెూలీ సంబరాలు



**డిండి / అక్షిత ప్రతినిధి :**

మండల కేంద్రంలో ఘనంగా హెూలీ సంబరాలు జరుపుకున్న వివిధ పార్టీల నాయకులు ఈ సందర్భంగా స్నేహభావంతో కులమతాలకు అతీతంగా సాంప్రదాయ పద్ధతిలో రంగులు చల్లుకుంటూ ఒకరికొకరు ఆ లింగం చేసుకొని హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ హెూలీ పండుగ సామాజిక ఐక్యత ఆనందం సాంప్రదాయాలను వ్యక్తపరిచే పండుగ అని కులమతాలకు అతీతంగా చిన్న పెద్ద తేడా లేకుండా ఒకరికొకరు రంగులు చల్లుకొని ఆనందంగా జరుపుకునే పండుగనని వారు అన్నారు. అనంతరం డిండి పోలీస్ స్టేషన్లో ఎస్ఐ రాజుకు కలర్ పూసి హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటి కృష్ణ,శైలేష్, హుస్సేన్, నరేష్,గజ్జలు, సాయి, బాలయ్య,రాజు, అంజి బాలస్వామి పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# కొలిక్కిరాని తెలంగాణ బిజెపి అధ్యక్షపదవి

### బిసి నేతలల్లో ఒకరిని ఎంపి క చేసేందుకు కసరత్తు

### జాబితాలో ముందుకు చేరిన ధర్మపురి అర్వింద్ పేరు ?

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో కమల దళపతి ఎంపిక మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. రాష్ట్ర పగ్గాలు ఎవరికి అప్పగించాలనే అంశంపై జాతీయ నాయకత్వం తర్జనభర్జన పడుతోంది. తెలంగాణలో బీసీ వాదం బలంగా వినిపిస్తోన్న నేపథ్యంలో అధ్యక్షుడి ఎంపిక సవాల్గా మారింది. అయితే బిసినే చేస్తారన్న వాదనా ఉంది. లేకుంటే ఎస్సీని కుర్చీలో కూర్చోబెడతారన్న వాదనా ఉంది. ఈ క్రమంలో ధర్మపురి అర్వింద్ పేరు తాజాగా చర్చల్లో ముందుకు వచ్చినట్లు సమాచారం. ఆయన అయితే బండి సంజయ్ లాగా దూకుడుగా వ్యవహరిస్తారని అంటున్నారు. ఏప్రిల్లో జాతీయ అధ్యక్షుడి ప్రకటన ఉంటుందని భావిస్తున్నారు. అప్పటిలోగా దేశంలోని సగానికిపైగా రాష్ట్రాలకు పార్టీ అధ్యక్షులను ఎన్నుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో తెలంగాణ అధ్యక్షుడి ఎన్నిక మార్చి నెలాఖరులోపు ఉంటుందని పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు.ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్రెడ్డి కేంద్రంలో కీలకమైన బొగ్గు, గనుల శాఖ మంత్రిగా ఉన్నారు. దీంతో పార్టీ రాష్ట్ర నాయకత్వ బాధ్యతలను మరొకరికి అప్పగించాలని భాజపా నాయకత్వం గతంలోనే నిర్ణయించింది. భాజపా రాష్ట్ర అధ్యక్ష పదవికి ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ, ధర్మపురి అర్వింద్, రఘునందన్రావులతోపాటు మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్రావు, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొంగిడి మనోహర్రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు తదితరుల పేర్లు సైతం వినిపిస్తున్నాయి. మురళీధర్రావు పేరు కూడా తెరపైకి రావచ్చని కొందరు నేతలు చెబుతున్నారు. భాజపా రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల అధికారిగా కేంద్ర మంత్రి శోభా కరంద్లాజేను పార్టీ జాతీయ నాయకత్వం ఇప్పటికే నియమించింది. తెలంగాణ భాజపా పగ్గాలను పార్టీలో ముందు నుంచి ఉన్నవారికే ఇస్తారా? ఇతర పార్టీల నుంచి వచ్చి ముఖ్యనేతలుగా ఉన్న వారికి అవకాశం ఉంటుందా? అన్నది తేలాల్సి ఉంది. ఇటీవల రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలను భాజపా కైవసం చేసుకోవడం ఆ పార్టీ శ్రేణుల్లో జోష్ పెంచింది.

# హెూలీ సంబరాల్లో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తిరుపతమ్మ సుధీర్.

## మండలంలో ఘనంగా హెూలీ వేడుకలు.



**నడిగూడెం, అక్షిత న్యూస్:**

హెూలీ పండుగ సందర్భంగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ప్రజలు హెూలీ సంబరాలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో జరిగిన హెూలీ వేడుకల్లో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ గ్రామస్తులతో కలిసి హెూలీ ఆడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలందరికీ హెూలీ శుభాకాంక్షలు తెలుపుతూ అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. హెూలీ వేడుకల్లో యువతీ యువకులు, చిన్నారులు, పెద్దలు సాంప్రదాయ బద్ధంగా రంగులు చల్లుకొని, ఒకరికొకరు హెూలీ శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

# చేర్యాల సర్కిల్ పరిధిలో ఘనంగా హెూలీ వేడుకలు: సీఐ శ్రీను



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

హెూలీ వేడుకల సందర్భంగా శుక్రవారం చేర్యాల సీఐ ఎల్. శ్రీను, ఎస్ఐ నిరేష్, కొమురవెల్లి ఎస్ఐ రాజు, మరియు సర్కిల్ సిబ్బంది కలిసి, పోలీస్ స్టేషన్ కార్యాలయంలో హెూలీ వేడుకలను పురస్కరించుకొని, ఒకరినొకరు నేచురల్ రంగులు చల్లుకుంటూ హెూలీ శుభాకాంక్షలు తెలుపుతూ స్వీట్స్ పంచుకున్నారు. అనంతరం హెూలీ సంబరాలలో భాగంగా పట్టణంలోని వివిధ పార్టీల నాయకులు, వ్యాపారస్తులు, పోలీస్ కార్యాలయంలోకి చేరుకొని సీఐ, ఎస్ఐ మరియు సిబ్బందికి రంగులతో హెూలీ శు భాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పట్టణ ప్రజలతో కలిసి హెూలీ వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**దుబ్బాక, అక్షిత ప్రతినిధి:**

రాయపోల్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బొడ్డు భాస్కర్ వయస్సు (30) గుండె పోటుతో శుక్రవారం మరణించిన విషయం తెలుసుకున్న సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సిందం శశికాంత్ దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచ్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు 5000 రుపాయిలు ఆర్థిక సహాయంతో పాటు 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా సిందం శేషికాంత్ మాట్లాడుతూ ఇంత చిన్న వయసులో మరణించడం చాలా బాధాకరమని అన్నారు. భాదిత కుటుంబానికి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ తరుపున అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఆయనతో పాటు సినియర్ నాయకుడు సత్తుగారి కిష్టారెడ్డి, గడ్డి వెంకటరెడ్డి, రాయపోల్ మండల్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ తుడుం ప్రశాంత్, రాయపోల్ మండల్ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ తుడుం ఇంద్రకరణ్, కొంగరి శ్రీనివాస్,మాసనపల్లి యాదగిరి,ప్రభాకర్ తదితరులున్నారు.

# మానవత్వం మరిచి మనిషి ఎప్పటికి ప్రవర్తించకూడదు

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

నీ స్థాయి పెరగటం కోసం ఎదుటివాళ్లను తొక్కేయ్యడం ఎదుటి వారిపై నిందలు వెయ్యటం తప్పు క్షమించరాని తప్పు.. ఒకరోజంటూ వస్తుంది నువ్వు చేసింది తప్పు అనే క్షమాపణ



అడిగినా క్షమించరాని విధంగా నీ జీవితం మారుతుంది!! నువ్వు చెప్పినవన్నీ తప్పుడు మాటలు నిందలు వేసినవి అని తెలిసినా నాడు నీ స్థాయిబిస్థానం పదవిబిపలుగుబడి మొత్తం క్షణంలో పోతాయి ... ఎవరి మీద నువ్వు లేనివి సృష్టించి నువ్వు ఎదిగావో రేపు నీ పదవి పోయాక ఆ పదవిని నిలబెట్టుకోవడానికి వాళ్ళ కాళ్ళు పట్టు కోవాల్సి రోజు వస్తుంది గుర్తుపెట్టుకో.....

కవి రచయిత ఎన్. రమేష్ చేర్యాల

# మండల వ్యాప్తంగా హెూలీ సంబరాలు

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**



హెూలీ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం చేర్యాల పట్టణ మరియు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఆనంద ఉత్సవాలతో కుల మతాలకతీతంగా చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ కలిసి హెూలీ పండుగ తమ జీవితాల్లో సుఖ సంతోషాలతో రంగుల హరివిల్లు నింపాలని కోరుతూ, ప్రతి ఒక్కరు ఆనంద ఉత్సాహాల మధ్య ఒకరినొకరు రంగులను చల్లుకుంటూ హెూలీ శుభాకాంక్షలు అంటూ కేరింతలు కొడుతూ హెూలీ పండుగ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యంగా చేర్యాల పట్టణంలో పార్టీలకు అతీతంగా ముఖ్య నాయకులు, కార్యకర్తలు రంగులను ఒకరినొకరు చల్లుతూ హెూలీ శు భాకాంక్షలు తెలుపగా, చేర్యాల పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో శివాజీ విగ్రహం నుండి అందరూ కలిసి ర్యాలీగా బయలుదేరి రంగులు చల్లుకుంటూ హెూలీ శుభాకాంక్షలు తెలుపుతూ ఉత్సాహంగా డ్యాన్సతో రహదారిపై ర్యాలీ నిర్వహించారు.



# గీత కార్మికుల ప్రాణాలను...ప్రభుత్వం కాటమయ్య రక్షణ కిట్టు ఇచ్చి కాపాడాలి...!

## మార్చి 8న ఒకే రోజు ముగ్గురు గీతా కార్మికులు ప్రమాదాలకు గురయ్యారు...!!

## కేజీకేఎస్ జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య...!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



జనగామ జిల్లాలో మార్చి 8న (శనివారం) ఒకే రోజు తాటి చెట్టు నుండి ముగ్గురు గీతా కార్మికులు పడడం జరిగింది. జనగామ మండలం చీటకోడూరు గ్రామానికి చెందిన బాల్నే శ్రీనివాస్, దేవరపుల మండలం పెద్దమడూర్ గ్రామానికి చెందిన గోడిశాల శ్రీనివాస్, దేవరప్పుల మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన తీగల పరశురాములు.... వీరి ముగ్గురిని, శుక్రవారం రోజు హైదరాబాదు నాగోల్ లో సుప్రియ హాస్పిటల్ లో... ప్రమాదానికి గురై వైద్యం చేసుకుంటున్నా వారిని... కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ... వీరికి రక్షణ కవచం ఇచ్చి ఉంటే ఈ ప్రమాదాలు జరిగి ఉండేవి కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఖమ్మం జిల్లా బోనకల్లు మండలం రావినూతల గ్రామంలో గోవింద్ అనే గీత కార్మికుడు రక్షణ కవచం వాడడం వల్ల చెట్టు పై నుండి జారినప్పటికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఇప్పుడు వృత్తి సీజన్ అయినందున చాలామంది తాటి చెట్టు పై నుండి జారి పడుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ స్కీం ప్రారంభించి... 9 నెలలు అవుతుంది. కానీ పంపిణీ నత్త నడక నడుస్తుంది. ఇప్పటివరకు 18 వేల మందికి మాత్రమే ఇచ్చారు. ఇంకా 2 లక్షల మందికి పైగా ఇవ్వాల్సి ఉంది. దీనికి తగిన బడ్జెట్ లేకపోవడంతో పంపిణీ, ట్రైనింగ్.. నిలిచిపోయాయి... సంబంధిత బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్, ఎక్సైజ్ శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు చొరవ తీసుకొని... తగిన బడ్జెట్ కేటాయించి వెంటనే అందరికీ ఇవ్వాలని కోరారు. పెండింగ్ లో ఉన్న ఎక్స్ గ్రేషియో ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతాం...గత మూడు సంవత్సరాల నుండి చెట్టు పై నుండి పడి ప్రమాదానికి గురైన వారికి సుప్రజా హాస్పిటల్ లో ఉచితంగా వైద్యం అందిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్ శిగ విజయ్ కుమార్ గౌడ్ గారికి కల్లు గీత కార్మిక సంఘం జనగామ జిల్లా కమిటీ తరపున అభినందనలు తెలియజేస్తున్నాం. ఈ కాలంలో.66 మందికి ఉచితంగా వైద్యం అందించారు. వారి సేవలు ఇదే విధంగా ఎల్లవేళలా ఉండాలని కోరడం జరిగింది. వారు మాట్లాడుతూ యాదగిరిగుట్టలో జరిగిన కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర సభలో ఇచ్చిన మాట ప్రకారం ప్రమాదం జరిగిన కల్లుగీత కార్మికులకు ఉచితంగా వైద్య సేవలందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేజీకేఎస్ జిల్లా కమిటీ సభ్యులు పరిధిల భాస్కర్ ,మండల అధ్యక్ష కార్యదర్శులు ఉప్పునుంతల అయోధ్య , మార్క ఉపేందర్, దూడల నాగయ్య, బాల్నే ఉమాపతి, పొన్నం రమేష్ , బామ్మర్ది మేకపోతుల బన్నీ, గొడిశాల రమేష్ , బాల్నే సుమన్ , మట్ట నాని, బాల్నే మంగమ్మ, నల్ల మాస తారమ్మ, మేకపోతుల రేణుక, బాధిత కుటుంబ సభ్యులు, హాస్పిటల్ యాజమాన్యం పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సఫరాకు అంతరాయం

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

33/11 కేవీ మదీనాగూడ సబ్ స్టేషన్ నిర్వహణ కారణంగా శనివారం మధ్యాహ్నం నుండి 02:00 నుండి 05:00 వరకు రాఘవేంద్ర మిత్రాఆప్ట్స్. జనప్రియ వెస్ట్ సిటీ, కృష్ణ సాయి ఎన్‌క్లేవ్, మహబూబ్‌పేట మక్తా, ఎం.ఏ.నగర్, స్టాలిన్ నగర్, ప్రశాంత్ నగర్, కృషి నగర్, ప్రగతి ఎన్‌క్లేవ్, మియాపూర్ సెక్షన్ పరిధిలో విద్యుత్ ఉండదని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఎస్. శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా పేరు (జనగామకు) పెట్టాలి...

జనగామ, అక్షిత ప్రతినిధి:

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం... జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని డిమాండ్ తో... జనగామ చౌరస్తాలో మార్చ్ 21న గౌడ సంఘాల సమన్వయ వేదిక ఆధ్వర్యంలో తలపెట్టిన... ఛలో జనగామ - ఒక్క రోజు దీక్ష పోస్టర్ ను మాజీ మంత్రివర్యులు వి. శ్రీనివాస్ గౌడ్ హైదరాబాద్ నెక్లెస్ రోడ్ లోని నీరా కేఫ్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్, గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంగ సధనంధం గౌడ్, ఏడుకొండలు, సోమన్న గౌడ్, గుండాల మల్లేశం, మురహరి గౌడ్, నక్క కృష్ణ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, బొమ్మెన రాజు గౌడ్, బాలే వెంకట మల్లయ్య గౌడ్, దూడల సిద్ధయ్య గౌడ్, వనమైన వెంకటేష్ గౌడ్, బండపల్లి శంకరయ్య గౌడ్, శ్రీనివాస గౌడ్, నల్లగొని బాలకిషన్ గౌడ్, పురానందం గౌడ్, బైరగోని వెంకటయ్య గౌడ్, ఈశ్వరయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# పక్కాగా ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు...!

## సభా స్థలిని పరిశీలించిన ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**





ఈ నెల 16న జనగామ జిల్లా ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో... శుక్రవారం ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని శివునిపల్లి శివారులో జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఆర్డీఓలు వెంకన్న, గోపీరామ్, సంబంధిత అధికారులతో కలిసి ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి పర్యవేక్షించారు.ముందుగా హెలీప్యాడ్, సభా స్థలికి సంబంధించిన , ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులకు ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ దిశానిర్దేశం చేశారు.డయాస్, గ్యాలరీ,రైలింగ్ లను, పార్కింగ్ స్థలం వద్ద, సభా ప్రాంగణానికి కొంచెం దూరంలో తాగునీటి సౌకర్యం, అలాగే నీడ కోసం షామియానాలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు.ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఔషధాలు సరిపడా, ముందస్తు జాగ్రత్తలో భాగంగా అగ్నిమాపక యంత్రాలతో సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు.సరిపడా సానిటేషన్ సిబ్బంది ని నియమించుకోవాలన్నారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా జరిగేలా కృషి చేయాలని సూచించారు.ఈ పరిశీలనలో విద్యుత్ ఎస్ఈ వేణుమాధవ్, డీఆర్డీఏ వసంత, డీపీఓ స్వరూప, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# హెూలీ పండుగ వేళ స్టెప్పులతో దద్దరిల్లిన పోలీస్ కమిషనరేట్ కార్యాలయము

**వరంగల్, అక్షిత బ్యూరో:**

హెూలీ వేళ వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో అధికారులు, సిబ్బంది తీన్మార్ స్టెప్పులతో సందడి చేసారు. హెూలీ పండుగను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఘనంగా జరుపుకున్నారు. ఈ రోజు ఉదయం పోలీస్ కమిషనరేట్ కార్యాలయముకు చేరుకున్న అధికారులు సిబ్బంది ముందుగా పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్‌కు అధికారులు, సిబ్బంది రంగులు పూయడంతో ప్రారంభమైన హెూలీ సంబురాల్లో సిపితో పాటు డిసిపి, ట్రైనీ ఐపిస్‌తో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది సైతం తమ స్థాయిలను మరిచి బ్యాండ్ వాయిద్యాల నడుమ తీన్మార్ స్టెప్పులతో హెూలీ సంబురాల్లో మునిగితేలారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్‌తో ఇతర పోలీసులు సైతం బ్యాండ్ వాయిస్తూ పోలీసులత్లో జోష్‌ని నింపడంతో అధికారులు, సిబ్బంది ఉత్సహంగా స్టెప్పులు వేస్తూ పరస్పసరం హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుపోవడంతో పాటు పోలీస్ కమిషనర్‌ను అధికారులు సిబ్బంది వారి భుజాలపై ఎత్తికొని పోలీసులు నృత్యాలతో కేరింతలు కొట్టారు. పండుగ వేళ పోలీస్ కమిషనర్ విధులు పోలీస్ సిబ్బందికి రంగులు రాసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మీడియా ప్రతి నిధులు, సిబ్బంది సైతం పోలీసులతో కలిసి హెూలీ సంబురాల్లో పాల్గోని డీజే టిల్లు పాటలకు చిందేసారు. ఈ కార్యక్రమములో ఈస్ట్‌జోన్ డిసిపి అంకిత్ కుమార్, ఏ.ఎస్పీ మనన్‌భట్, అదనపు డిసిపి సురేష్‌కుమార్‌తో పాటు ఎసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఆర్.ఎస్.ఐలతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది వారి కుటుంబ



సభ్యులు పాల్గోన్నారు.

## పోలీస్ కమిషనర్‌తో హెూలీ సంబురాలు జరుపుకున్న వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే

హెూలీ సంబురాల సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పోలీస్ కమిషనరేట్‌కు చేరుకోని పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ పరస్పర ఇరువురు రంగులు పూసుకొని పండుగశుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం పశ్చిమ ఎమ్మెల్యే పోలీస్ కమిషనర్ తీన్మార్ స్టేప్పులు వేసారు. పశ్చిమ ఎమ్మెల్యే వెంట మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, ఈ.వి శ్రీనివాస్ వున్నారు.

# ఎయిడ్స్ వ్యాధి పట్ల యువత అవగాహన పెంచుకోవాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహకారంతో నెహ్రూ యువ కేంద్ర వరంగల్ ఆధ్వర్యంలో జిల్లాకు చెందిన యువజన సంఘాల సభ్యులకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ( ఐ ఎం ఎ) హాల్ లో లైంగిక వ్యాధులపై అవగాహన సమావేశం జరిగింది. మొదటగా అతిధులు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి నెహ్రూ యువ కేంద్ర సూపరిండెంట్ బానోతు దేవీలాల్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకతీయ యూనివర్సిటీ సోషలజీ డిపార్ట్మెంట్ విభాగాధిపతి ప్రొఫెసర్ స్వర్ణలత మాట్లాడుతూ శరీరానికి ఆకలి దాహం ఏలాంటివో అలాగే ఆరోగ్యంగా ఉన్న వ్యక్తికి లైంగిక వాంఛ అలాంటిదేనని, యువత నిగ్రహశక్తిని పెంపొందించుకొని జీవితంలో స్థిరపడిన తర్వాతనే వివాహం చేసుకొని జీవిత భాగస్వామితో మాత్రమే లైంగిక సంబంధం పెట్టుకోవాలని, లేకుంటే అపరిచితులతో లైంగిక సంబంధాలు పెట్టుకుంటే ఎయిడ్స్ వ్యాధికి గురయ్యే ప్రమాదం పొంచి ఉందని హితవుపలికారు. భారతదేశ భవిష్యత్తు యువత పైనే ఉందని, యువత శారీరక సుఖాల కోసం పెడత్రోవ పట్టకుండా, లైంగిక విషయాల పట్ల అవగాహన పెంచుకొని, సన్మార్గంలో ప్రయాణించాలని పిలుపునిచ్చారు. విశిష్ట అతిధి ప్రభుత్వ బాలుర ఐటిఐ ప్రిన్సిపాల్ చందర్ మాట్లాడుతూ శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండి, ఆరోగ్యవంతమైన సమాజం కోసం యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్టేట్ రిసోర్స్ పర్సన్ ప్రొఫెసర్ పింగళి నరసింహారావు, సీకేఎం హాస్పిటల్ ఐసిటిసి కౌన్సిలర్ జి నర్సింగరాజు లు యువతకు వివిధ అంశాల పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సుశీల్ కుమార్, మహేందర్, డా.శ్రీనివాస్, రవి, యువ చైతన్య యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా హెూలీ పండుగ సంబరాలు..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

చిన్నా పెద్దా, అడా మగా కులం, మతం తేడా లేకుండా ఎంతో ఉత్సాహంగా జరుపుకునే పండుగల్లో హెూలీ పండుగ ఒకటి, అలాంటి పండుగను శుక్రవారం రోజున శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని కొండాపూర్, శేరిలింగంపల్లి, నల్లగండ్ల,



గచ్చిబౌలి, ఎం ఐ జీ. భేల్ టౌన్ షిప్ తదితర ప్రాంతాల్లో ప్రజలు ఉత్సాహంగా హెూలీ సంబరాలు జరుపుకున్నారు. కె. కృష్ణ మూర్తి చారి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంజర్ల కృష్ణ మూర్తి చారి తన మిత్రులతో కలిసి హెూలీ సంబరాల్లో పాల్గొన్నారు. ఒకరికొకరు రంగులు చల్లుకొని ఆనందంగా గడిపారు.



# ఖమ్మం లో ఘనంగా హెూలీ సంబరాలు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం ఆరో డివిజన్ లో హెూలీ సంబరాలు ఘనంగా చేసుకున్నారు. రంగులన్ని వేరువేరుగా కనిపించినా అన్నీ అవన్నీ కలిసి ఉంటేనే కంటికి ఇంపు కుటుంబమైనా దేశమైనా ఇంతే విడివిడిగా కాదు కలివిడిగా కలిసి ఉందాం మన జీవితాలను రంగుల మయం చేసుకుందాం అంటూ ప్రజలు రంగులు చల్లుకొని ఎంజాయ్ చేశారు. ఆరో డివిజన్ కాంగ్రెస్ నాయకుడు మొగిలిచర్ల సైదులు నాగలక్ష్మి దొబ్బల రమణ స్వాతి కీర్తి వెంకటేశ్వర్లు పద్మ మండగోలు లింగయ్య ప్రమీల సృజన శివ లలిత మాలోతులకు చంద్రకళ మాలోత్ ప్రణీత్ కుమార్ చేతన్ కుమార్ రుత్విక్ నోస్ ని సునందిని అస్గర్ రెహనా చందు పులిసింగ్ బుజ్జమ్మ ఐశ్వర్య నాని నితిన్ రమేష్ రేణుక తదితరులు పాల్గొన్నారు.





# ఎర్రగట్టుగుట్ట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు వెళ్లే స్వామి వారి రథాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఎర్రగట్టు గుట్ట వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా హాసన్పర్తి మండల కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి ఆలయం నందు నుంచి ఎర్రగట్టుగుట్ట బ్రహ్మోత్సవాలకు వెళ్లే స్వామివారి రథాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుఅనంతరం ఎమ్మెల్యే ఎర్రగుట్టు గుట్ట దేవస్థానం ధర్మకర్తలను శాలువాతో సత్కరించి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని పలు సూచనలు సలహాలు చేశారు..ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# టీఎన్జీఓ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి కి మాదిగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఘన సన్మానం

ఖమ్మం /అక్షిత బ్యూరో :



టీఎన్జీవో ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా నియమితులైన గుంటుపల్లి శ్రీనివాసరావు కి మాదిగ సంఘాల జేఏసీ నాయకులు మాదిగ తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మట్టే గురుమూర్తి తెలంగాణ ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు లంకా వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. గుంటుపల్లి శ్రీనివాసరావు కి శాలువా కప్పి పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగస్తులకు అందుబాటులో ఉండి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ సేవ చేస్తూ వారి సమస్యలపై కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పడిశాల వెంకన్న మాదిగ టీఎంహెచ్ఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నెపాక గురుమూర్తి మాదిగ టీఎంహెచ్ఫ్ ఖమ్మం నగర కన్వీనర్సగ్గుర్తి వంశీ మాదిగ టీఎంహెచ్ఫ్ యువసేన నగర కన్వీనర్ నాయకులు నంద్రు వెంకన్న మాదిగ శ్రీకాంత్ మాదిగ తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చిన్నారులతో హోలీ సంబరాలు జరుపుకున్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల



ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఖమ్మం నగరంలోని వారి నివాసంలో చిన్నారులతో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు హోలీ సంబరాలు జరుపుకున్నారు. పరస్పరం రంగులు పూసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను పండుగలు చాటి చెబుతాయని అన్నారు. భారతదేశంలో మనం జరుపుకునే పండుగలు ఎంతో గోప్పవని ప్రతి పండుగకు ఒక ప్రత్యేక విశిష్టత ఉందన్నారు. హోలీ వేడుకలను ప్రతి సంవత్సరం దేశం మొత్తం ఎంతో ఘనంగా జరుపుకుంటున్నారని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు తమ ఆచారాలు సాంప్రదాయాల గురించి తెలియజెప్పాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

# హోలీ వేడుకల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

## సంబరాల్లో పాల్గొన్న పలు శాఖల అధికారులు, సిబ్బంది, ఉద్యోగ సంఘాలు

వరంగల్, అక్షిత బ్యూరో:

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తన కుటుంబ సభ్యుల సమేతంగాఅడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, పలు శాఖల జిల్లా అధికారులు, టి జి ఓ, టి ఎన్జి ఓస్, తదితర సంఘాలు, తోటి ఉద్యోగస్తులతో కలిసి శు క్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో హోలీ వేడుకలను ఉత్సాహంగా ఘనంగా జరుపుకున్నారు. వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయినీ రాజేందర్ రెడ్డి,గ్రేటర్ వరంగల్ నగర మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, ఈ వి శ్రీనివాస్, నగర ప్రముఖులు కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలసి హోలీ వేడుకల్లో పాల్గొని పండుగ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సహజమైన రంగులను వినియోగించినందుకు అభినందించారు. హోలీ పండుగ ఐక్యతకు చిహ్నమని, జాతీయ సమైఖ్యతాభావంతో దేశంలో జరుపుకునే సంబరాల్లో హోలీ ఒకటని అన్నారు. తాను మొదటిసారి వరంగల్ లో హోలీ జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. హోలీ పర్వదినం అందరి జీవితాల్లో సంతోషాన్ని నింపాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో కలెక్టర్ కూతురు శ్రీయాన్ని ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీయాన్ని అందరికి కుంకుమ తిలకం పెట్టి రంగులు పూసి హోలీ శుభాకాంక్షలు తెలియజేయడం వేడుకలకు మరింత రంగులద్దింది. కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా అధికారులు, టీజీవో, టి ఎన్ జి ఓ స్ సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు హోలీ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొని, ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ పండుగను ఉల్లాసంగా జరుపుకున్నారు. జెడ్పి సీఈఓ రామీ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా మత్సశాఖ అధికారి నాగమణి, డిపిఆర్ ఓ ఆయూబ్ అలీ, టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. జగన్ మోహన్ రావు, రాష్ట్ర కార్యదర్శి కిరణ్మయి, వరంగల్ జిల్లా అధ్యక్షులు రామ్ రెడ్డి, కార్యదర్శి ఫణి కుమార్, ఎన్జి ఓస్ జనరల్ సెక్రటరీ వేణుగోపాల్, హేమ నాయక్, సదానందం, తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.






# ఘనంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు తోళ్ల సురేష్ జన్మదిన వేడుకలు

ఖమ్మం /అక్షిత బ్యూరో :

నేలకొండపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తోళ్ల సురేష్ జన్మదిన వేడుకలు పొట్టి శ్రీరాములు సెంటర్ లో నిర్వహించారు. మిత్రుల సమక్షంలో కేక్ కట్ చేయగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి లో పేషంట్ ల కు గ్లూకోస్ వాటర్ బ్రెడ్ ను పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త కనకపూడి రవి చామలేటి శ్రీనివాస్ ఆప్ పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ పసుమర్తి శ్రీనివాస్ రాయబారపు గురవయ్య తోళ్ల నాగేశ్వరావు పవన్ కళ్యాణ్ జర్నలిస్ట్ ఖాసీం పాల్గొన్నారు.



# మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో హెూలీ వేడుకలు...

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

చందా నగర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ లీడర్ మరియు మిర్యాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ మిరియాల ప్రీతం తన నివాసానికి వచ్చిన డ్వాక్రా మహిళల తో కలిసి హెూలీ పండుగను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారికి చిరు కానుకలు అందించి హెూలీ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. శ్రమైక జీవనంలో కష్ట పడి అభివృద్ధి చెందుతున్న ద్వాక్ర మహిళలతో హెూలీ పండుగ జరుకోవడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా మిరియాల ప్రీతం ఈ సందర్భంగా తెలిపారు.

# కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

కొమురవెల్లి మండలంలోని తపస్ పల్లి లోని పుట్ట మల్లేశం తల్లి నిన్న గుండెపోటుతో హఠాత్ మరణం జరిగింది. ఇట్టి విషయాన్ని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెలుసుకొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పుట్ట మల్లేశంకికొమరవెల్లి మండల అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ 10000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో తపస్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మరియు మండల పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# జగదీశ్వర్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు ఎత్తివేయాలి

**-బీఆర్ఎస్ ముదిగొండ మండల కమిటీ డిమాండ్**

**-ముత్తారం గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలియజేసిన పార్టీ శ్రేణులు**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

అసెంబ్లీలో సూర్యాపేట శాసనసభ్యులు మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి పై అసెంబ్లీలో వేసిన సస్పెన్షన్ వేటును వెంటనే ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఉదయం ముత్తారం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.శాసనసభలో ప్రశ్నించే గొంతుకు నొక్కడం అ ప్రజాస్వామ్యకమని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి నాయకులు బంకా మల్లయ్య తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు వెంటనే అమలు చేయాలని బడ్జెట్లో వివిధ పథకాలకు నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు స్పీకర్ ని కాంగ్రెస్ ప్రభుత్వం అవమానపరుచుకుంటుందని సభ సాంప్రదాయాలు హక్కులు గురించి వివరిస్తున్న సందర్భంలో కాంగ్రెస్ మంత్రులు జోక్యం చేసుకొని రాద్ధాంతం చేయడం సరైనది కాదన్నారు.ఈ సందర్భంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వల్లభనేని ప్రభాకర్ రావు మూల శ్రీనివాసరావు నారపంగు కిరణ్ మద్రి ఎల్లారావు తాళ్ల రమేష్ అమర్ గాని రామారావు ఎన్ బాబు నార్పొంగు వెంకటి నాదెండ్ల లక్ష్మయ్య బంకా నాగేశ్వరరావు కుక్కల నాగరాజు ఎల్ గోపి ఎల్ ప్రసాదు నారు పొంగు నానయ్య అడప యోహాన్ నారపంగ పుల్లయ్య నార పొంగు ఏసోబు ఎల్ ఉపేందర్ ఇరుకు ప్రశాంత్ నారా పొంగు సుధాకం పాల్గొన్నారు.

# మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**-రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**-మంచుకొండ లిఫ్ట్ పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

రైతులకు సాగునీరు అందించే మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రైతులకు సాగునీరు అందించేందుకు మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేసుకున్నామని అన్నారు. మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి సంబంధిత అధికారులకు సూచించారు. ప్రాజెక్టు పనుల పురోగతి ల్యాబ్ ప్రెజర్ మెయిన్స్ కంట్రోల్ ప్యానెల్స్ మోటార్ల ఏర్పాటు వంటి వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఈఈ డిఈ లు జరుగుతున్న పనుల పురోగతిని మంత్రికి వివరించారు. మంచుకొండ ఎత్తిపోతల పథకానికి సంబంధించి మిగిలి ఉన్న ప్రెజర్ మెయిన్స్ పనులు మార్చి 25 లోపు పూర్తి చేస్తామని మార్చి 17 నాటికి మొదటి స్లాబ్ నిర్మాణం అయిపోతుందని ఆ తదుపరి నాగార్జున సాగర్ కాలువ నుంచి నీటిని తీసుకునేందుకు వీలుగా పనులు చేపడతామని అన్నారు.రైతులతో ఎటువంటి సమస్య లేకుండా సమన్వయం చేసుకుంటూ ఉండాలని రైతుల పంటలకు నష్టం జరగకుండా పనులు వేగవంతం కావాలని మంత్రి అన్నారు.ఈ తనిఖీలలో మంత్రి వెంట నీటి పారుదల శాఖ ఈఈ అనన్య డీఈఈ ఝాన్సీ ఏఈఈ శ్రీరామ్ రాజీవ్ గాంధీ ప్రజాప్రతినిధులు అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ ఖమ్మం ఉద్యోగుల ఫోరమ్ ఎన్నికలు ఏకగ్రీవం

**-జిల్లా గ్రంథాలయ ఫోరమ్ అధ్యక్షులుగా కెవిఎస్ రాజు కార్యదర్శి గా ఇమామ్ ఎన్నిక**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల ఫోరమ్ ఎన్నికలు ఏకగ్రీవం కావడం జరిగింది.టీఎన్జీవోస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రా రమేష్ ఎన్నికల అధికారి గా వ్యవహరించారు. జిల్లా గ్రంథాలయ ఫోరమ్ అధ్యక్షులుగా కెవిఎస్ రాజు కార్యదర్శి గా ఇమామ్ ఎన్నిక.ఇతర నూతన కార్యవర్గం ఆధ్యర్యంలో కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాస రావు వారి కార్యవర్గ సభ్యులు లలిత కుమారి



కరణ్ సింగ్ ఎర్రమల శ్రీనివాసరావు వసతి గృహ అధికారుల ఫోరమ్ అధ్యక్షులు కోటపాటి రుక్మారావు టీఎన్జీవోస్ నాయకులు జయపాల్ ప్రభాకర చారి భూక్యా బాబు భాస్కర్ విజకుమారి తదితరులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

# కాంగ్రెస్ సీనియర్ నాయకులు చోటే బాబాకి ఘన సన్మానం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం 42 డివిజన్లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చోటే బాబా కి డాక్టరేట్ వచ్చిన సందర్భంగా పట్టణ కాంగ్రెస్ మైనార్టీ నాయకులు మహమ్మద్ మెహబూబ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో పాకాలపాటి విజయనిర్మల శేషగిరి 42 డివిజన్ ప్రెసిడెంట్ గౌస్ ముజాహిద్ నిజాంపేట మసీదు సదర్ గౌస్ సిపిఐ నాయకులు యాకుబ్ డాక్టర్ ఖీజర్ మొహమ్మద్ అజీజ్ సయ్యద్ అయూబ్ సద్దు జావీద్ తదితరులు పాల్గొన్నారు.

